ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
12
ఖమ్మం
సోమవారం 21 ఆగస్టు 2017





జీరో దందా!



- కొత్త చట్టంలో వేబిల్లు సమస్యలు
- పనిచేయని కేంద్ర జీఎస్టీ వెబ్‌సైట్
- రాష్ట్ర వ్యాట్ సైట్‌లోనే చెల్లింపులు
- సరకు రవాణాపై కొరవడిన నిఘా
- చెక్‌పోస్టుల ఎత్తివేతతో ఇష్టారాజ్యం
- ఇరు జిల్లాల్లో జోరుగా అక్రమ రవాణా
- రోజులు గడుస్తున్నా... తీరని సమస్యలు

'ఒకేదేశం.. ఒకేపన్ను' నినాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'జీఎస్టీ'కి బాలారిష్టాలు తొలగడం లేదు. ఈ నూతన పన్ను విధానంతో జీరో దందాకు చెక్‌పెట్టవచ్చని ప్రభుత్వం భావించింది కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. గతంలో ఎవరైనా టాక్స్ చెల్లించకపోతే చెక్‌పోస్టుల వద్ద తనిఖీల్లో బహిర్గతమయ్యేవి. ప్రస్తుతం జీఎస్టీ అమలుతో సరిహద్దు చెక్‌పోస్టులు మూసివేయడంతో అడ్డదారులు తొక్కేవారు మరింత సులువుగా సరుకు సరిహద్దులు దాటిస్తున్నట్టు తెలుస్తోంది. జీఎస్టీ వెబ్‌సైట్ ఇంకా ప్రారంభం కాకపోవడంతో వే బిల్లుల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇది అక్రమార్కులకు అవకాశంగా మారిందన్న వాదన వినిపిస్తోంది.

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం

9

జిల్లాపై కమలం కన్ను



'తెలంగాణలో రాబోయే సాధారణ ఎన్నికలే నిజమైన ఎన్నికలు.. ఆ 'పోల్'లో టీఆర్ఎస్‌ను ఓడించడం మాకు చాలా సులువు.. ఎందుకంటే మా 'యుద్ధతంత్రం' ఎప్పుడో సిద్ధమైంది'.. ఇదీ భారతీయ జనపార్టీ పెద్దలు చెబుతున్న మాట. ఇందుకనుగుణంగానే రాష్ట్రంలో ఆపార్టీ నాయకత్వం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా జిల్లాలో ఇతర పార్టీలకు చెందిన ద్వితీయ, తృతీయ స్థాయి నాయకులకు వల వేస్తున్నట్లు సమాచారం. ఎన్నికల నాటికి జిల్లాలో భారీ చేరికలు జరిగేలా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

-ఆంధ్రజ్యోతిప్రతినిధి, ఖమ్మం

9

- ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులకు వల
- బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్ పర్యటనకు కసరత్తు
- ఉమ్మడి జిల్లాపై ఆ పార్టీ 'యుద్ధతంత్రం'



చర్చ కుడా లేదు..!

- ప్రకటనకే పరిమితమైన 'ఖమ్మం నగరాభివృద్ధి సంస్థ'
- నిర్ణయం వెలువడి రెండునెలలైనా ప్రారంభం కాని కార్యాచరణ
- సీఎంతో కలెక్టర్ల సమావేశంలోనూ చర్చకురాని అంశం

9

మూన్నాళ్ల.. ముచ్చటే!

- బార్లా... తెరుస్తున్న మద్యం దుకాణాలు
- పర్మిట్ రూం నిబంధనలకు తూట్లు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

9



రెస్టారెంట్‌ను తలపిస్తున్న ఓ వైన్‌షాప్ వద్ద సిట్టింగ్

ముగిసిన శ్రావణ బోనాలు

ఆలయాల వద్ద భక్తుల సందడి



జిల్లాలో బోనాల జాతర ఆదివారంతో ముగిసింది. శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు పెద్దఎత్తున బోనాలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తరలివెళ్లి మొక్కులు చెల్లించారు.

సెంటర్‌స్ప్రెడ్‌లో


కాంట్రిబ్యూటరీ పెన్షన్‌కు 10శాతం చందా..

బోనకల్: గత యూపీఏ ప్రభుత్వం ప్రపంచబ్యాంకు ఆదేశాల ప్రకారం ఉద్యోగుల ఖర్చుల తగ్గింపులో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకానికి శ్రీకారం చుట్టి చట్టసవరణ చేసింది. మన రాష్ట్రంలో 1-9-2004నుంచి ఉద్యోగంలో చేరిన వారికి నూతన పెన్షన్ పథకం (ఎన్‌పీఎస్) అమలు చేస్తూ జీవో ఎంఎస్.నెం.654, తేదీ. 22-09-2004 ద్వారా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశపెట్టింది. ఈ పథకం విధి విధానాలను జీవో ఎంఎస్ నెం.655, తేదీ. 22-09-2004ద్వారా తెలిపారు. ఈ పథకం పరిధిలోని వారికి ఏపీఆర్‌పీఆర్ 1980 వర్తించదు. ఏపీజీపీఎఫ్ నిబంధనలు వర్తించవు. ప్రతీ నెల బేసిక్ పే, డీఏ నుంచి 10శాతం చందాగా చెల్లించాలి. దానికి సమానంగా ప్రభుత్వం వాటా ఈ పథకంలోని ఉద్యోగుల ఖాతాలో జమవుతుంది. మెమో నెం.30857/422/పెన్షన్-1/ఎ22010 ద్వారా చెల్లింపు మొత్తాలను తీసుకోవచ్చునని తెలియజేసింది. దీనికి విధివిధానాలు సరిగా లేనందున, ప్రభుత్వం మరో జీవోఎంఎస్ నెం.62 తేదీ. 7-3-2014న జారీ చేసి మూడు సందర్భాలలో ఎన్‌పీఎస్‌లో జమ అయిన మొత్తాన్ని తీసుకోవచ్చును.



మనస్సుకు బలం.. ధ్యానం

కొత్తగూడెం అర్బన్: అతి చిన్న విత్తనం నుంచే పెద్ద మర్రిచెట్టు పుట్టిందన్న సత్యం అందరికి తెలిసిందే. అయితే అది ఎలా పుట్టిందో తెలుసుకోవాలంటే మన మనస్సుయందు లగ్నం చేయాలి. ఏకాగ్రత, నమ్మకం, ఆత్మవిశ్వాసం, ఆ మూడు కావాలంటే ధ్యానం చేయడమే సరైన మార్గం. ధ్యానానికి యోగాని కి సాక్షాత్తు ఆ పరమశివుడే ఆది పురుషుడు. ఆది పరాశక్తి నుంచి త్రిమూర్తుల వరకు మహార్షుల నుంచి మహాయోగుల వరకు ప్రతిఒక్కరు ధ్యానం (తపస్సు)లో తరించిన వారే. మనమందరం ధ్యానించేది ఆ దేవుళ్లనే కదా. మరి ఆ దేవుళ్లు ధ్యానించేవి ఎవర్ని అన్న సందేహం కలగడం సహజం. మరి దేవతల కన్న బలమైన మహత్తరమైన మహాశక్తి మరోకటి ఉంది. ఆ శక్తే మనస్సు. మనస్సు బలంగా ఉన్నప్పుడే ఏ పనైనా చేయగలం. ఆ మనస్సును స్థిరంగా ఉంచుకోవడానికే ధ్యానం చేయడం అవసరం. ధ్యానం అంటే నిర్మలమైన, నిశ్చలమైన నీలోకి నీవు చేసే ప్రయాణం.



ఉపాధ్యాయ వృత్తిపై మమకారం

సమ్మయ్య, మండల విద్యాశాఖాధికారి
దమ్ముగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



వ్యవసాయ కుటుంబమయినా కుటుంబ సభ్యులు తనను చదువుకోవాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనా లోకజ్ఞానాన్ని నేర్పించారు. తాము పుస్తకాలు పట్టుకోకున్నా కొడుకును పాఠశాలకు పంపించారు. చిన్నప్పటి నుంచి తోటివారికంటే మెరుగైన మార్కులు సాధించేవారు సమ్మయ్య. ఆయనకు ఉపాధ్యాయ వృత్తంటే ఎంతో ఇష్టం. సుద్దముక్కతో నల్లబల్లపై రాయడం ఎంతో ఇష్టం. ఆ క్రమంలోనే రెవెన్యూ శాఖలో వచ్చిన ఉద్యోగాన్ని వదిలేశారు. స్కూల్ అసిస్టెంట్‌గా పాఠశాలలో ప్రవేశించారు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆయన ఆత్మీయంగా మాట్లాడారు..

దుమ్ముగూడెం

బోధనపై ఆసక్తి

మాది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రస్తుత జయశంకర్ జిల్లాలోని వెంకటాపురం మండలం ఎదిర సమీపంలోని యాకన్నగూడెం. ఉపాధ్యాయ వృత్తిపై మమకారంతో తొలుత వచ్చిన వీఆర్‌వో ఉద్యోగాన్ని వదులుకున్నానని మండల విద్యాశాఖాదికారి సున్నం సమ్మయ్య తెలిపారు. నాలుగు ఎకరాల వ్యవసాయభూమి ఉన్నప్పటికీ పంటలు పండేది కాదు. మేము ముగ్గురం సంతానం. పశుసంపద ఎక్కువ ఉండడంతో చదువుకు సంబంధించిన ఖర్చులకోసం ఎన్నడూ ఇబ్బందులు పడలేదు. భార్య సత్యవతి చర్ల మండలం ఉంజుపల్లిలో ఉపాధ్యాయురాలు. మాకు ఒకబాబు, పాప ఉన్నారు.

గ్రామంలో తొలి ఉద్యోగి..

యాకన్నగూడెంలో ప్రభుత్వోద్యోగం పొందిన తొలి వ్యక్తిని నేనే. ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు నిత్యం ఒక కిలోమీటరు నడిచి చదువుకోవాల్సి వచ్చింది. ఐదు నుంచి పదోతరగతి వెంకటాపురం వసతిగృహంలో,చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, డిగ్రీ భద్రాచలంలోనూ, బీఈడీ కాకతీయ యూనివర్సిటీలో చదివా. 2001లో డీఎస్సీలో స్కూల్ అసిస్టెంటుగా ఉద్యోగం సాధించా.

నాన్న చనిపోవడం కలచివేసింది..

పొలం పనులకు వెళ్తున్న నాన్న రోడ్డు ప్రమాదంలో 2010లో మృతిచెందం కలచివేసింది. తల్లిదండ్రులు నాగమ్మ, కన్నయ్యలు నిరక్షరాస్యులైనప్పటికీ చిన్నప్పటి నుంచి పట్టుదలతో చదివాను. ఉపాధ్యాయులు ధనరాజు తననెంతో ప్రోత్సహించే వారు. బాల్యం నుంచి పడ్డ కష్టానికి తగ్గ ఫలితం లభించిందని సంతోషిస్తుంటాను.

కలుపు మందుల వినియోగంలో జాగ్రత్తలు

కలుపు నివారణలో జాగ్రత్తలు
రసాయనాల వాడకంలో మెలకువలు
ఖమ్మం డాట్ సెంటర్ కో - ఆర్డినేటర్
ఆర్. శ్రీనివాసరావు సూచనలు

పంటలు ఎదగకుండా అడ్డుపడే కలుపు రైతులకు ప్రధాన సమస్యగా మారింది. ఎరువులు, భూమిసారాన్ని పీల్చేసి ప్రధాన పైరుపై ప్రభావం చూపే అవసరం లేని మొక్కల తొలగింపు తప్పనిసరైంది. భూమి బలాన్నంతా లక్కునే చెత్తమొక్కలతో దిగుబడి తగ్గుతోంది. పొలం పనులు జోరుగా సాగుతున్న నేపథ్యంలో కూలీల దొరక్క రసాయన మందుల వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. కలుపు నివారణ మందుల వినియోగం, జాగ్రత్తలపై శాస్త్రవేత్తల సూచనలు..

\- ఖమ్మం వ్యవసాయం

ప్రస్తుత పొలం పనులు జోరుగా సాగుతున్న తరుణంలో వ్యవసాయరంగంలో కూలీల సమస్య అధికంగా ఉంది. కలుపు నివారణకు కూలీలు దొరక్క రైతులు ప్రత్యామ్నాయాన్నివెతుకుతున్నారు. అన్నదాత లు చాలా వరకు వివిధ పంటల్లో కలుపు నివారణకు కలుపు మందులు తప్పనిసరి పరిస్థితుల్లో వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కలుపు మందుల పిచికారి సమయంలో రైతులు కొన్ని నిబంధనలు పాటించకపోతే ఆర్థికంగా నష్టం వాటిల్లడమేగాక కలుపు నివారణ సైతం సరిగ్గా జరగదు. కలుపు మందుల వాడకంలో జాగ్రత్తలు పాటిస్తే సమర్థవంతంగా కలుపు నివారణ చేయడమేగాక ఆర్థికంగా రైతులు లాభపడతారని డాట్ సెంటర్ కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త డా. ఆర్. శ్రీనివాసరావు అన్నారు. ఆ సమయంలో అన్నదాతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.



డాట్ సెంటర్ కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త డా. ఆర్. శ్రీనివాసరావు

కలుపు రసాయనాలు వాడకంలో జాగ్రత్తలు

- గాలికి ఎదురుగా పిచికారి చేయరాదు.
- గాలి వేగంగా అధికంగా ఉన్నప్పుడు పిచికారి చేయకూడదు.
- పక్క పొలాల్లో పత్తి, కూరగాయలు, ఆకుకూరలు ఉన్నప్పుడు 2.4 డీ సంబంధిత రసాయనాలు వాడకూడదు.
- సాళ్లలో పిచికారి చేసేటప్పుడు పైరుమీద పడకుండా కేవలం మొక్కల మీద మాత్రమే పడే విధంగా పిచికారి చేయాలి.
- ఏ పైరుకు సిఫారసు చేసిన మందును ఆ పైరుకే వాడాలి.
- సిఫారసు చేసిన మోతాదుకు మించి మందు వాడరాదు.
- కలుపు నిర్మూలన రసాయనాలను ఇతర సస్యరక్షణ మందులతో కలిపి పిచికారి చేయరాదు.
- కలుపు మందులు వాడినప్పటికీ వంద శాతం కలుపు నిర్మూలన కాదు. అంతర సేద్యం కానీ, కూలీలతో గానీ, మిగిలిన కలుపును నిర్మూలించి నివారణ చేయాలి.
- సస్యరక్షణ మందుల వాడకంలో మాదిరిగానే కలుపు మందులు వాడే సమయంలో సైతం జాగ్రత్తలు పాటించాలి.
- పిచికారి చేసే సమయంలో పొగ తాగరాదు. పాన్‌లు, వక్కపొడి, ఇతర తినుబండారాలు తినకూడదు.
- పిచికారి సమయంలో నేలలో తగినంత తేమ ఉండేలా



చూడాలి. సాధారణ నేలలో తక్కువ, బరువైన నేలలో ఎక్కువ మోతాదులో రసాయనాలను సమానంగా పడేటట్టు పిచికారి చేయాలి.
- కలుపు మొక్కలను బట్టి మందులను ఎంపిక చేసుకుని పిచికారి చేయాలి.
- మందువాసన పీల్చకుండా ముఖానికి ముసుగు ధరించాలి.
- శరీరంపై మందు పడితే వెంటనే సబ్బుతో శుభ్రపరచాలి.
- మందు పిచికారి, చల్లేసమయంలో విష ప్రభావానికి గురైతే వెంటనే డాక్టర్ వద్దకు మందు డబ్బాతో వెళితే విరుగుడు సులభంగా ఇవ్వగలుగుతారు.
- రసాయనాలను చేతితో కలపరాదు. పైరు పిలక దశ, వెన్ను దశల్లో మందు వాడకూడదు.
- తేలిక, గరప నేలల్లో తక్కువ మోతాదులోను, సేంద్రియ పదార్థాలు ఎక్కువగా ఉన్న నల్లరేగడి నేలల్లో ఎక్కువ మోతాదులో మందులు పిచికారి చేయాలి.

పందిరిపంట.. లాభాలు ఇంట



కారేపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కారేపల్లి మండలంలో కొందరు రైతులు సాగుచేస్తున్న పందిర్లపై బోడకాకర సాగు రైతులకు సిరులు కురిపిస్తోంది. బోడకాకరకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో పంటసాగుపై రైతులు మక్కువ చూపుతున్నారు. పదిర్లపై కాకరతీగలను పెంచడంతో తీగేకుకాసిన కాయలు కోసుకునే వీలుగా ఉంటుందని రైతులు అంటున్నారు. బోడకాకర కిలో రూ. 180 నుంచి రూ. 220వరకు విక్రయిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చనే ఆత్మవిశ్వాసంతో సాగుపై దృష్టి సారిస్తున్నట్లు రైతులు తెలిపారు.

తక్కువ పెట్టుబడితో సాగు

\- నారాయణ, రైతు, కారేపల్లి

అతితక్కువ పెట్టుబడులతో బోడకాకార సాగు చేపట్టాం. పందిర్లు వేసి పంటను సాగు చేస్తున్నాం. కోతకు వచ్చి ప్రస్తుతం రోజూ ఆదాయం వస్తోంది. పెట్టుబడి పూడుతోంది. కోతుల బెడద తీవ్రంగా ఉంది. దీంతో కాస్తా ఇబ్బంది పడుతున్నారు.

మినీ లోకం



ప్రసవ వేదన

- పురిటి నొప్పులతో గర్భిణి నరకయాతన
- వైద్యశాలకు తరలిస్తుండగా ఆటోలోనే ప్రసవం
- అడ్డు తగిలిన చింతగుప్ప వాగు
- 108లో భద్రాచలం తరలింపు.. తల్లీబిడ్డ క్షేమం



జన్మించిన శిశువు





బాలింతను వాగు దాటిస్తున్న దృశ్యం, రమ్యను భద్రాచలం తరలిస్తున్న దృశ్యం

చర్ల: నాడు ఎర్రంపాడు గ్రామానికి చెందిన గిరిజన మహిళ అటవీ మార్గంలో ప్రసవించిన ఘటన మరువ ముందే.. నేడు మరో గిరిజన మహిళ పురుటి నొప్పులతో బాధ పడుతూ ఆటోలోనే ప్రసవించింది. వైద్యశాలకు తరలిస్తుండగా వాగు అడ్డు తగలడంతో ఆ తల్లి నరకం చవిచూసింది. నెత్తుటి మరకలు, పుట్టిన బిడ్డతో వాగు దాటుతూ కన్నీరు పెట్టింది. ఈ హృదయ విధారక సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని చింతగుప్ప వాగు వద్ద ఆదివారం జరిగింది. మండల పరిధిలోని కుర్నపల్లికి చెందిన ఇర్పా రమ్య పురిటి నొప్పులతో బాధపడుతోంది. కుటుంబ సభ్యులు ఆటోలో సత్యనారాయణపురం వైద్యశాలకు బయలుదేరారు. కాగా బోదనెల్లి గ్రామం దాటిన తర్వాత రమ్యకు ఆటోలోనే కాన్పు జరిగింది. మగబిడ్డకు జన్మనిచ్చింది. ఇదేక్రమంలో 108 సమాచారం అందించారు. అనంతరం అదే ఆటోలోనే బయలు దేరారు. కాగా చింతగుప్ప గ్రామ శివారుకు రావడంతో వాగు పొంగుతోంది. చిన్న వాహనం కావడంతో ఆటో నిలిచిపోయింది. కాగా ఇదే క్రమంలో 108 సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. అతి కష్టం మీద కుటుంబ సభ్యుల సహకారంతో వాగు దాటించారు. ప్రథమ చికిత్స అందించారు. రమ్యకు ఏడు నెలలకే కాన్పు కావడంతో పుట్టినబిడ్డ బరువు తక్కువగా ఉన్నాడు. దీంతో భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

108 సిబ్బంది తీరు పై విమర్శలు

కాన్పు అనంతరం రమ్యను వాగుదాటించిన ఘటనపై 108 సిబ్బంది తీరుపై పలు విమర్శలు వస్తున్నా. నీరు తక్కువగా ఉన్నా బాలింత మహిళను ఎందుకు వాగు దాటించాల్సి వచ్చిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాన్పు అనంతరం బాలింతే వాగు దాటింది మరి భారీ 108 వాహనం దాటదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కావాలనే ఆమెను వాగుదాటించి వీడియోలు తీసి ఉద్రిక్త పరిస్థితులు కల్పించారని ఆరోపిస్తున్నారు. నీరు ఎక్కువగా ఉండడం, అటు ఇటు రోడ్డు బురదమయంగా మారడం.. గోతులు ఉండటంతో వాహనాన్ని అవతలి వైపు తీసుకువెళ్ల లేదని 108 పైలైట్ రవీందర్ తెలిపారు.

డెంగ్యూతో మహిళ మృతి

పాల్వంచటౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని గాంధీనగర్‌కు చెందిన మలుగూరి సరిత (25) డెంగ్యూతో ఆదివారం తెల్లవారు జామున మృతిచెందింది. ఆమెకు వారం రోజుల క్రితం జ్వరం రాగా, ఆర్‌ఎంపీ వద్ద చికిత్స పొందుతోంది. అయినప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించి, డెంగ్యూ జ్వరంగా నిర్ధారించారు. అక్కడ కూడా పరిస్థితి చక్కబడలేదు. ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో అక్కడి వైద్యులు హైదరాబాద్‌కు సిఫారసు చేశారు. శనివారం హైదరాబాద్ తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మృతురాలికి భర్త దుర్గశంకర్, మూడేళ్ల పాప, ఆరేళ్ల బాబు ఉన్నారు. దంపతులు కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.మృతదేహాన్ని ఉమ్మడి జిల్లా తెలుగు దేశం అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య, స్థానిక నాయకులు యలమర్తి రవీంద్రబాబు, పాటిబండ్ల అభినవ్, వైఆర్. అప్పారావు, కట్టా శ్రీధర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వివాహిత ఆత్మహత్య

తిరుమలాయపాలెం: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓవివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతిచెందింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని తిప్పారెడ్డిగూడెం శివారు రాకాసితండాకు చెందిన పోతుగంటి పుష్పలత(35) ఈనెల 14న ఎలుకల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగాఉండడంతో హైదరాబాదు తరలించగా చికిత్స పొందుతూ ఆమె ఆదివారం మృతిచెందింది. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు

పాముకాటుతో విద్యార్థిని మృతి

ఇంట్లో నిద్రిస్తుండగా ఘటన

ఖమ్మం పోలీస్ క్వార్టర్స్‌లో విషాధ ఛాయలు

ఖమ్మం క్రైం: ఇంట్లో నిద్రిస్తున్న ఓ చిన్నారిని పాము కాటు వేయటంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ విషాద సంఘటన ఖమ్మంలో శనివారం రాత్రి జరిగింది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం నర్సింహులగూడేనికి చెందిన నకిరికంటి ఉపేంద్ర ఉమాభారతి దంపతులు కొంతకాలంగా పోలీస్ కార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు. వారికి సిరివెన్నెల (10) అనే కుమార్తె ఉంది. ఆమెపోలీస్ క్వార్టర్స్ లోని కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతోంది. ఆమె తల్లి ఉమా భారతి ఇదే పాఠశాలలో ఆయాగా పని చేస్తోంది. ఉపేంద్ర ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. కుటుంబ సభ్యులంతా శనివారంరాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా సిరివెన్నెల తెల్లవారు ఝామున హఠాత్తుగా నిద్ర లేచింది. కడుపునొప్పి వస్తోందని, కళ్లు తిరుగు తున్నాయని ఏడుస్తూ చెప్పింది. తల్లిదండ్రులు పరిశీలించగా నోటివెంట నురుగు రావటం గమనిం చారు. పరిసరాలు గమనించగా ఆమె నిద్రించిన పక్కకింద కట్ల పాము కనిపించింది. వెంటనే పాము ను చంపి బాలికను ఆసుపత్రికి తరలించగా పాప చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు.



సిరివెన్నెల



గొల్లపూడిలో విషాదం

- అనారోగ్యంతో అక్కాతమ్ముడి మృతి
- మృతుల్లో మాజీ ఎంపీటీసీ, వరుసకు సోదరి

వైరా: అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీటీసీ, ఆయన బాబాయి కుమార్తె కొన్నిగంటల వ్యవధిలోనే మృతి చెందారు. ఈ విషాద ఘటన ఖమ్మం జిల్లా వైరా మండ లంలో జరిగింది. ఈఘటన గ్రామ స్థులను కంటతడి పెట్టించింది. స్థానికుల కథనం ప్రకారం. గొల్లపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాపాల కొండయ్య(56) ఆయన బాబాయి కుమార్తె (వరుసకు అక్క) తాతా లక్ష్మి(57) కొన్నిగంటల వ్యవధిలోనే మృతి చెందారు. శనివారం రాత్రి లక్ష్మి మృతిచెందగా, కొండయ్య ఆదివారం తెల్లవారుజామున మృతిచెందారు. వీరిద్దరు కూడా కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. లక్ష్మిభర్త తాతా బసవయ్య టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడిగా వ్యవహరిస్తున్నారు. లక్ష్మి అంత్యక్రియలు ఆది వారం జరిపిన కొద్దినిమిషాల అనంతరం కొండయ్య అంత్యక్రియలు నిర్వహించారు. మృత దేహాలను వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్, టీడీపీ వైరా నియోజకవర్గ ఇన్ చార్జి మాలోతు రాందాస్‌నాయక్, టీడీపీ వైరా, కొణిజర్ల మండలాల అధ్యక్షుడు చెరుకూరి చలపతిరావు, తాతా సుధాకర్ పలు పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.



వలసకూలీ దుర్మరణం

- కేటీపీఎస్ ఏడోదశలో ప్రమాదం
- బిహార్‌వాసి మృతి

కేటీపీఎస్(పాల్వంచ): పొట్టకూటికోసం వచ్చి ఓ వలసకూలీ మృతిచెందాడు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేటీపీఎస్(కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్) ఏడోదశలో జరిగింది. బిహార్ రాష్ట్రంనుంచి ఆరునెలల క్రితం పాల్వంచ వచ్చిన రాహుల్ కుమార్ మండల్ (20)కుంజులాయిడ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం కేటీపీఎస్ ఏడోదశ బ్లాసింగ్ ప్లాంట్ వద్ద కాంక్రిట్ పనుల్లో భాగంగా సాండ్ ఆఫర్ యంత్రంలో ఇసుక నింపుతున్నాడు. ప్రమాదవశాత్తూ చెయ్యి లోపలకు వెళ్లింది. బెల్టు రాహుల్ మెడకు చుట్టుకోవటంతో తీవ్రంగా గాయపడ్డాడు. కొత్తగూడెంలో చికిత్స పొందుతూ రాహుల్ మృతిచెందాడు. పాల్వంచ పోలీసులు కేసు నమోదు చేశారు.



రాహుల్ మృతదేహం

లారీ యజమానుల సంఘం
ఈసీ సభ్యుడు రవి మృతి

ఖమ్మం గాంధీచౌక్: ఖమ్మంలారీ యజమానుల సంఘం కార్యవర్గసభ్యుడు మేకారవి(48) ఆదివారం మృతి చెందారు. నగరంలోని బోస్‌సెంటర్‌లో నివాసం ఉంటున్న ఆయన కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలున్నారు. ఆయన మృతిపట్ల లారీ యజమానుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు నకిరికంటి సత్యంబాబు, బోజెడ్ల పూర్ణచందర్‌రావు నివాళులర్పిం చారు. వీరితోపాటు సంఘం మాజీ అధ్యక్షుడు కటకం వెంకటనారాయణ, పుట్టగుంట శ్రీనివాస్‌బాబు, సంఘం నాయకులు ఆవుల మహేష్, బాలరాజు, సతీష్, జొన్నల గడ్డ శ్రీనివాసరావు, సూదగాని ఉపేందర్, బొజెడ్ల సాంబశివరావు, నాగండ్ల మంగపతిరావు, కడవ సతీష్ ఉన్నారు.



రవి(ఫైల్)

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.



మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు నింపండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సత్తుపల్లిరూరల్: రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన సత్తుపల్లి మండలం గంగారంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండలపరిధిలోని గంగారంలో బంధువుల ఇంటికి వచ్చిన భుక్యా రాములు రోడ్డుదాటుతుండగా గంగారం వైపు వెళుతున్న బెటాలియన్ కానిస్టేబుల్ రవీందర్ ద్విచక్రవాహనం ఢీకొంది. దీంతో రాములు, రవీందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సత్తుపల్లి ఏరియా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

ఉర్దూ పాఠశాల భవనానికి శంకుస్థాపన


భవనానికి శంకుస్థాపన చేస్తున్న బేగ్

కల్లూరు: కల్లూరులోని ఇమామే ఖాసిమ్ పీర్ల చావడి ప్రాంగణంలో ఉర్దూ మదర్సా(పాఠశాల)నిర్మాణ పనులకు రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఛైర్మన్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బుడెన్ బేగ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. స్థానికంగా తెలంగాణ హోమ్ నీడ్స్ యజమాని సయ్యద్ అన్వర్ అలీ ఈపాఠశాల భవన నిర్మాణానికి తమవంతుగా రూ.7 లక్షలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అలీ, జామే మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఖాసీం, అన్వర్ అలీ, సయ్యద్ రవూఫ్, ఇషాక్, అమీరుద్దీన్, ఎస్‌కె.కమ్మీ, ఎంపీపీ వలసాల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు జర్పుల లీలావతి, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు, ఆ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, లక్కినేనికృష్ణ, రంగారెడ్డి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

'డబుల్'పై విచారణ జరిపిస్తాం

కల్లూరు: మండలంలోని చిన్నకోరుకొండి, పోచవరం గ్రామాల్లో డబుల్‌బెడ్ రూం గృహాల నిర్మాణ పనుల తీరుపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజిలెన్స్ విచారణ జరిపిస్తామని రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ షేక్ బుడెన్‌బేగ్ తెలిపారు. మండలంలోని చినకోరుకొండి, పోచవరం గ్రామాల్లో డబుల్‌బెడ్‌రూం నిర్మాణ పనుల తీరును ఆయన ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం నిర్మాణంలో లోపాలు జరుగుతున్నట్టు స్థానికుల నుంచి ఫిర్యాదులు అందిన దృష్ట్యా ఈ గృహాలను పరిశీలించామని అన్నారు. పేదలకు ఇళ్ల నిర్మించడంలో ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

సినిమాలు

సత్తుపల్లి

• శ్రీనివాస	జయ జానకీ నాయక
• శ్రీబాలాజీ	ఫిదా
• సాయి బాలాజీ	నేనే రాజు.. నేనే మంత్రి
శ్రీకృష్ణ	కాటమరాయుడు

డాక్టర్ శాస్త్రీ, డాక్టర్ చెన్నప్పకు జీవన సాఫల్య పురస్కారం


జీవన సాఫల్య పురస్కారం అందజేస్తున్న దృశ్యం

సత్తుపల్లి: సాహితీమూర్తులు డాక్టర్ ద్వాదశి నాగేశ్వరశాస్త్రి (ద్వా.నా.శాస్త్రి), డాక్టర్ మసన చెన్నప్పలకు సత్తుపల్లిలోని సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వారికి జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. తెలుగు సాహిత్యానికి నిరుపమాన సేవలందించిన డాక్టర్ ద్వా.నా.శాస్త్రికి, ప్రాచీన వేద సాహిత్యంలో అమూల్య సేవలందించినందుకు గాను డాక్టర్ మసన చెన్నప్పలకు పురస్కారం అందించారు.

డా.ద్వా.నా.శాస్త్రి గురించి...

డాక్టర్ ద్వా.నా.శాస్త్రి పూర్తి పేరు ద్వాదశి నాగేశ్వర శాస్త్రి. తెలుగు సాహిత్యంపై మక్కువతో ఎం.ఏ, ఎం.ఫిల్, పీహెచ్.డీ సాధించి, గత 15 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులను తెలుగు మాధ్యమంలో సివిల్స్ పరీక్షలకు తీర్చిదిద్దారు. పోటీ పరీక్షలు రాసే వారికి తెలుగు మాధ్యమంలో విజయాలు సాధించవచ్చనే ఆత్మస్థైర్యం కల్పించారు. ఆయన 12 గంటల నిర్విరామ ప్రసంగం రికార్డుగా ఉంది. తెలుగు భాషా వికాసానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అనేక అవార్డులందుకున్నారు.

డాక్టర్ మసన చెన్నప్ప ప్రొఫైల్...

తెలుగు సాహిత్యంలో డాక్టర్ మసన చెన్నప్ప ఎం.ఏ, ఎం.ఫిల్, పీహెచ్.డీ చేసారు. తెలుగు భాషోపాధ్యాయుడిగా, ఉపన్యాసకుడిగా, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా పలు కళాశాలల్లో పని చేసారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అధిపతిగా పని చేసారు. 27 గ్రంథాలు, 41 పరిశోధన పత్రాలు ముద్రించారు. ఆయన పర్యవేక్షణలో 17 పీహెచ్.డీ, 8 ఎం.ఫిల్ పట్టాలు సాధించారు. గురజాడ సంస్థ నుంచి బంగారు పతకం, కళోజీ పురస్కారం పొందారు. ప్రస్తుతం ఆయన తెలంగాణా సాహిత్య చరిత్రను గ్రంథస్థం చేసే పనిలో ఉన్నారు. ఈ సందర్భంగా సృజన బాధ్యులు వారికి పురస్కారం అందజేసింది. ఈకార్యక్రమంలో సృజన బాధ్యులు రామకృష్ణ, వాసు, ఆడమ్స్, మధుసూదనరాజు, ఎంపీడీవో రవి, డిగ్రీ కలాశాల లెక్చరర్ విద్యాప్రవీణ, శేషగిరిరావు, మాలతి పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు


రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లి రూరల్: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని విగ్రహాల ఘాట్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళర్పించారు. అనంతరం సంబాని క్యాంప్ కార్యాలయంలో జన్మదిన కేకను కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల, పట్టణ అధ్యక్షులు పరేడ్ సత్యనారాయణ రెడ్డి, కె.సాల్మన్‌రాజ్, కాంగ్రెస్‌నాయకులు ఉడతనేని అప్పారావు, పి.కృష్ణకుమారి, కృష్ణ, ఖాదర్ అలీ, మోహిద్దీన్, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, గంగిశెట్టి ప్రసాద్, జె.శ్రీనివాసరావు, వాసు, గోళ్ల అప్పారావు, గాదె చెన్నారావు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక అలంకరణ


అమ్మవారికి పూజలుచేస్తున్న మహిళలు

తల్లాడ: మండలకేంద్రమైన తల్లాడలోని కోటమైసమ్మ దేవాలయంలో అమ్మవారిని గాజులతో అలంకరించారు. శ్రావణమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకొని సకల సౌభాగ్యాలు కోరుతూ కోటమైసమ్మ అమ్మవారిని వేలాదిగాజులతో అలంకరించారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు లగడపాటి నెహ్రూ, మాధవి దంపతులు పర్యవేక్షించారు.

తల్లాడలో: శ్రావణమాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకొని గ్రామదేవత ముత్యాలమ్మ వేడుకలను తల్లాడ మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రతిఇంటా బోనాలతో ముత్యాలమ్మ గుళ్లను సందర్శించి బోనాలు సమర్పించారు.

పెనుబల్లిలో: శ్రావణమాసంలో రైతులు తమ పంటలను సాగుచేసే కార్యక్రమాలు పూర్తైన అనంతరం గ్రామదేవతలకు పూజా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం బయ్యన్నగూడెం గ్రామంలో మహిళలు, యువతులు భారీగా బోనాలతో తరలివెళ్లి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామంలోని మహిళలతోపాటు గ్రామ సర్పంచి రాజని రమణ, ఉపసర్పంచి కోమటి ప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మందకృష్ణపై పిడమర్తి ఆరోపణలు తగవు

తల్లాడ: ఎస్సీ వర్గీకరణకోసం రెండు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న మంద కృష్ణమాదిగపై రాజకీయ లబ్ధికోసం పరితపించే పిడమర్తి రవి చౌకబారు ఆరోపణలు మానుకోవాలని ఎంఎస్ఎఫ్‌ఖ ఖమ్మం, భద్రాద్రి ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జ్ ఇస్నేపల్లి అశోక్‌మాదిగ అన్నారు. ఆదివారం తల్లాడలో జరిగిన సమావేశంలో దొర మెప్పు కోసమే దళిత సీఎం, దళితులకు మూడెకరాల భూపంపిణీ వంటి విషయాలపై కనీసం మాట్లాడలేని పిడమర్తి రవికి కృష్ణ మాదిగను విమర్శించే అర్హత లేదన్నారు. కార్పొరేషన్ పదవిని కాపాడుకోవటానికో, ఎమ్మెల్యే టిక్కెట్ తెచ్చుకోవటానికో రవి మాదిగలపై సవతితల్లి ప్రేమ చూపిస్తూ కృష్ణమాదిగను విమర్శించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకుడు ఇనుపనూరి విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు గొల్లమండల శ్రీనివాస్, నాగేశ్వరరావు, వంశీ, శేషు, ప్రవీణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎంపీడీవో

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి పట్టణంలోని ఎస్సీ కళాశాల బాలికల వసతిగృహాన్ని సత్తుపల్లి ఎంపీడీవో నల్లబోతుల రవి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఇటీవల వసతిగృహాన్ని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించిన తర్వాత నిర్వహణలో మార్పు వచ్చిందా, రాలేదా అని ఆరాతీశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని వార్డెన్ సుశీలకు సూచించారు.

విశ్రాంత ఉపాధ్యాయులకు టీచర్స్ ఫోరం ఘన సన్మానం

సత్తుపల్లి: విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయులను ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్తుపల్లలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఎ.రాఘవరావు, ఎ.శేషగిరిరావులను ఫోరమ్ ఆధ్వర్యంలో సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆంగ్ల భాష మీద పట్టు సాధించి ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చెరుకు శ్రీనివాసరావు, డి.శిరీష, పద్మావతి, ప్రమోదిని, అమరారెడ్డి, మురళీధర్, కేశవరావు, అప్పారావు, హనుమంతరావు, కళావతి, సృజన సాహితీ వేదిక నిర్వాహకులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె


తండ్రికి అంతిమ సంస్కారం నిర్వహిస్తున్న కుమార్తె

తల్లాడ: మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన తండ్రికి కుమార్తె తలకొరివి పెట్టి కన్న రుణం తీర్చుకుంది. ఆదివారం అన్నారుగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన సోదా సత్యనారాయణ(48) అంత్యక్రియలు జరిగాయి. సత్యనారాయణకు భార్య కుమారి, జ్యోతి, లత అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మగసంతానం లేకపోవడంతో చిన్నకుమార్తె లత తండ్రి సత్యనారాయణకు అంతిమ సంస్కారాలు నిర్వహించింది. సత్యనారాయణ మృతదేహాన్ని ఎంపీటీసీ సభ్యుడు తాళ్ల జోసఫ్, వీడీసీ ఛైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు నివాళులర్పించారు.

ఎన్ఐవోఎస్ పరీక్షలు ప్రారంభం


లింగగూడెంలో పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బేబీశకుంతల

సత్తుపల్లి రూరల్: వయోజన విద్యను అభ్యసించే వయోజనులకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. మండలపరిధిలోని బుగ్గపాడు గ్రామంలో నిర్వహించిన పరీక్ష కేంద్రాన్ని సర్పంచి నందికోళ్ల నాగమణి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బుగ్గపాడు పంచాయితీ కార్యదర్శి చీకటి చైత న్య, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ పి. హరిబాబు, వీసీవో టి.ప్రసాద్ పాల్గొన్నారు.

పెనుబల్లిలో: సాక్షరభారత్ కార్యక్రమంలో భాగంగా వయోజనులకు ఎన్ఐవోఎస్ పరీక్ష కేంద్రాన్ని లింగగూడెం గ్రామంలో ఆదివారం పెనుబల్లి ఎంపీపీ చీకటి బేబీ శకుంతల ప్రారంభించారు.

వేంసూరులో: మండలంలోని వంద శాతం అక్షరాస్యత సాధించడానికి కృషిచేస్తున్నామని సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ రమేష్ అన్నారు. ఎన్ఐవోఎస్ పరీక్ష కేంద్రాలను ఎంపీపీ జగన్నాథం, జడ్పీటీసీ భాషా, వీసీవోలు కృష్ణ, రజని, దేవి పర్యవేక్షించారు.

కల్లూరులో: కల్లూరులో సాక్షరభారత్ ఆధ్వర్యంలో వయోజనులకు ఓపెన్ పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్లు రజని, కరుణ పాల్గొన్నారు.


విగ్రహన్ని తయారుచేస్తున్న కృష్ణ, రాము తదితరులు

మట్టి గణపతే నమః

● భద్రాద్రి జిల్లా కేంద్రంలో 12 అడుగుల మట్టి గణపయ్య
● పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన యువత

కొత్తగూడెం సాంస్కృతికం: పర్యావరణ పరిరక్షణకు మేము సైతం అంటూ నడుం బిగించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన లేపాక్షీ రోడ్‌లోని శ్రీవిజయవిఘ్నేశ్వర ఉత్సవ నిర్వహక కమిటీ సభ్యులు. ఇందుకోసం ప్రతి సంవత్సరం ఏర్పాటుచేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేసిన గణపతి విగ్రహానికి స్వస్తి చెప్పి మట్టితో చేసిన మట్టివిగ్రహాన్ని తయారు చేసి ప్రత్యేక పూజలు చేసేందుకు నడుం బిగించారు. సమీప ప్రాంతాల్లోని చెరువుల వద్దనుంచి నల్లరేగడి మట్టిని సేకరించి 12అడుగుల మట్టి విగ్రహాన్ని తయారు చేసి పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఇదే భారీ మట్టి గణపయ్యగా ఉత్సవ నిర్వాహకులు పేర్కొంటున్నారు. మట్టిగణపయ్యను పూజించటం ద్వారా భక్తిభావం... ముక్తిదాయకం లభించటంతో పాటు జల, వాయు కాలుష్యాన్ని అరికట్టవచ్చని అంటున్నారు. పర్యావరణ పరిరక్ష కృషిచేస్తున్న ఉత్సవ కమిటి నిర్వాహకులు అందిరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

తయారీకి 25 రోజులు శ్రమించాం...

బరిగెల కృష్ణ, మట్టి విగ్రహాన్ని తయారీదారుడు, కొత్తగూడెం

12 అడుగుల మట్టి గణపయ్యను తయారు చేయడానికి సుమారు 25రోజుల పట్టిందని మరో రెండు రోజుల్లో సహజ సిద్ద రంగులతో పూర్తిస్తాయిలో తీర్చిదిద్దనున్నాం. మట్టిగణపతిని తయారు చేసేందుకు పొడెం రాము, ఉత్సవ కమిటి సహాకారంతో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రాపురం ప్రాంతంలోని చెరువునుంచి రేగడి మిట్టిని తెచ్చి తయారు చేసాము. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలను గత 10 సంవత్సరాలను నుంచి తయారు చేస్తున్నాను. ఇప్పటివరకు తయారు చేసిన మట్టి గణపతిల్లో ఇదే భారీ విగ్రహం. మట్టి విగ్రహం ద్వారా కాలుష్య నివారణే కాకుండా పూజా ఫలం సిద్ధిస్తుంది.

మట్టి విగ్రహాల తయారీపై పోటీలు

● ప్రతీ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు
● భద్రాద్రి కొత్తగూడెం డీఈవో హయగ్రీవచారి

కొత్తగూడెం అర్బన్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో పాల్వంచ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 23న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులకు మట్టి తో వినాయక విగ్రహాల తయారీపై పోటీలు నిర్వహిస్తున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం విద్యాశాఖాధికారి ఎన్‌సీహెచ్ హగ్రీవచారి ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ, ములకలపల్లి, బూర్గంపాడు మండలాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు. తాము సొంతంగా మట్టితో చేసిన విగ్రహాలను కూడా తీసుకువచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొనవచ్చు. పోటీల నిర్వహణ కేంద్రం వద్ద కూడా తయారు చేయవచ్చు. మట్టి, సహజ రంగులు మాత్రమే వినియోగిం చాలి. వివరాల కోసం 9247296012 సెల్ నెంబరును సంప్రదించాలని డీఈవో సూచించారు. విజేతలకు సర్టిఫికెట్స్‌తోపాటు బహుమతులు కూడా అందజేస్తారని తెలిపారు. ఈ నెల 23న ఉదయం 10గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయి. ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ముగిసిన బోనాల జాతర

శ్రావణమాస చివరి ఆదివారం
ఆలయాల వద్ద భక్తుల సందడి

జిల్లాలో బోనాల జాతర ఆదివారంతో ముగిసింది. శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు పెద్దఎత్తున బోనాలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తరలివెల్లారు. డప్పు వాయిద్యాలతో గ్రూపులు, గ్రూపులుగా తరలివెళ్లి తల్లికి బోనాల మొక్కు చెల్లించారు. పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులు, చీరలు అమ్మకు సమర్పించి తమ కుటుంబాన్ని సల్లంగా చూడమని వేడుకున్నారు. చివరి ఆదివారం కావడంతో ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. ఖమ్మం నగరంతోపాటు సత్తుపల్లి, మధిర కూసుమంచి, పలుచోట్ల ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాల్లో పూజలు జరిపి బోనాలు సమర్పించారు.

-ఖమ్మంసాంస్కృతికం


ఖమ్మం నగరంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయానికి వెళ్తున్న దృశ్యం


మధిరలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు


తల్లాడలో గాజులతో అలంకరించిన కోటమైసమ్మ అమ్మవారు


వైరాలో ముత్యాలమ్మ ఆలయం వద్ద కోలాట డప్పునృత్యాలు


ఖమ్మం నగరంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో...


బోనకల్‌లో బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న మహిళలు


చింతకానిలో లచ్చగూడెంలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్తున్న భక్తులు


ఖమ్మంరూరల్ మండలంలోని సత్యనారాయపురం వద్ద అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నదృశ్యం



కూసుమంచిలో బోనాలతో వెళుతున్న మహిళలు


ఖమ్మం నగరంలో...

కాదేదీ కల్తీకి అనర్హం



● నిత్యావసరాలే టార్గెట్
● భారీగా వెనకేసుకుంటున్న అక్రమార్కులు
● వెన్నుదన్నుగా నిలుస్తున్న కాటేదాన్ ముఠా
● ఆహార తనిఖీ శాఖను వేధిస్తున్న సిబ్బంది కొరత
● ఇరు జిల్లాలకు ఒకే ఒక్క అధికారి


ఖమ్మంలో కల్తీ పదార్థాలతో తయారు చేస్తున్న కారా, బూందీ

కొత్తగూడెంక్రైం: తాగేనీరు.. తినే తిండి.. అన్ని కల్తీ.. అంతటా కల్తీ. ఇందు గలదు అందు లేదనే సదేహం వలదు. ఏ పదార్థాన్ని చూసినా కల్తీనే.. ఇటీవల ఇరు జిల్లాలో కల్తీ పదార్థాలు తయారీ వెలుగు చూస్తున్న తీరు విస్మయానికి గురి చేస్తోంది. అల్లం, వెల్లుల్లి పేస్ట్‌లో అరటి తొక్కల గుజ్జు.. తాలు మిరపకాయలతో కారం.. పనికిరాని దినుసుల నుంచి కారా, బూందీ.. ఇలా చెప్పుకొంటూ పోతే కోకొల్లలు. అడ్డదారుల్లో కాసులు సంపాదించాలని అక్రమార్కుల యత్నం.. అధికారుల నిర్లక్ష్యం వెరసి ప్రజారోగ్యాన్ని గాలిలో దీపం చేస్తున్నాయి.

నిత్యావసరాలే టార్గెట్

దైనందిన జీవితంలో ఉదయం లేచి తాగే నీటి నుంచి రాత్రి తినే భోజనం వరకు నిత్యావసరాలతోనే పని. గతంతో పోలిస్తే మనిషిలో ఆరోగ్య స్పృహ పెరగడంతో మినరల్ వాటర్‌ను తాగేందుకు ఇష్టపడుతున్నాడు. కానీ తాగే వాటర్ మినరల్ అంటే లేదనే సమాధానం వస్తుంది. తాగునీటి శుద్ధికి నాసిరకమైన పదార్థాలను వినియోగిస్తున్నారు. ఆ నీటిని తాగితే కొత్త రోగాలు పుట్టుకొస్తున్నాయి. ఇటీవల ఇరు జిల్లాల్లో కలరా కేసులు వెలుగు చూస్తుండటం ఇందుకు తార్కాణం.

టీ పౌడర్‌లో గసగసాల పొడి..

దైనందిన జీవితంలో టీ, కాఫీ తాగనిదే ఏ పనిచేయలేం. కానీ ఇక్కడే అక్రమార్కులు కాసుల సంపాదించే యత్నానికి తెరదీశారు. పేరొందిన బ్రాండ్ల లేబుళ్ల తయారు చేసి ఒక వంతు టీపౌడర్ మూడొంతులు గసగసాల పొడి కలిపి ప్యాక్ చేసే అసలు అనేలా భ్రమ కల్పిస్తున్నారు. తక్కువ ధరకు దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఇదే తరహాలో అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం తయారు చేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ దాడులు ముమ్మరం చేయడంతో ఇటీవల ఖమ్మం జిల్లా మధిర, ముదిగొండలో అక్రమార్కులు తాము తయారు చేసిన కల్తీ కారంపొడి బస్తాలను రోడ్ల పక్కన పడేయడం గమనార్హం.

రూ. కోట్ల వ్యాపారం....

ఇరుజిల్లాల్లో నిత్యావసరాల వినియోగం ఎక్కువగా ఉంటోంది. వీటి విలువ రూ.కోట్లల్లో ఉంటుంది. చేసేది కల్తీ పదార్థాల తయారీ.. ధర తక్కువ అని చెప్పినా ప్రజలు కొనరు కాబట్టి.. పేరొందిన బ్రాండ్ల కవర్లు తయారు చేసి అందులో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. అక్రమార్కుల కల్తీ వ్యాపార దక్షతను చూసి అధికారులే నివ్వెరపోతున్నారని సమాచారం. కొత్తగూడెంలో రైటర్‌బస్తీ.. కూలీలైన్ ఏరియా, గాజులరాజాం బస్తీలో నాసిరకమైన పసుపు కొమ్ములతో పసుపును తయారు చేస్తున్నారు. దీనిని ఇతర జిల్లాలకు సరఫరా చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు అధికారులు దాడులు చేశారు. జరిమానా విధించారు. ఆ తర్వాత అధికారులు పట్టించుకోవడం మానేశారు. వ్యాపారం మళ్లీ ప్రారంభమైంది.

సమాంతర వ్యవస్థలు..

కల్తీ వెనుక పెద్ద ముఠాలే పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని బడా వ్యక్తులు తెరవెనుక మంత్రాంగం నడిపిస్తున్నట్టు సమాచారం. కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఇటీవల కల్తీ పదార్థాల తయారీ వెలుగు చూడటం ఇందుకు ప్రబల నిదర్శనం. కాటేదాన్‌లో అధికారులు దాడులు ముమ్మరం చేయడంతో తమ కల్తీ సామ్రాజ్యాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తున్నట్టు తెలియవచ్చింది.

హోటళ్లు, రెస్టారెంట్లలో ఘోరం..

రెండు నెలల క్రితం ఆహార తనిఖీ శాఖ అధికారులు ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈసందర్భంగా పలు హోటళ్లు, బేకరీల్లో కాలం చెల్లిన పదార్థాలు, రోజుల కొద్దీ నిల్వ ఉన్న మాంసాన్ని వంటల తయారీలో వినియోగిస్తున్నట్టు గుర్తించారు. నమూనాలను సేకరించి కేసులు నమోదు చేశారు. జరిమానా విధించారు. అంతటితోనే చేతులు దులుపుకొన్నారు. సీన్ కట్ చేస్తే యధాతథంగా వ్యాపారం చేస్తున్నారు.

ఆరోగ్యంపై దుష్ప్రభావాలు..

బజ్జీల బండ్లు,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కల్తీ పదార్థాల వినియోగం ఎక్కువగా ఉంటోంది. తక్కువ ధరకు లభించే కారం, అల్లం వెల్లుల్లి పేస్ట్, పామాయిల్‌ను వినియోగిస్తున్నారు. ఒక తినుబండారానికి వినియోగించిన నూనెను ఇంకో పదార్థం తయారీకి వాడకూడదు. కానీ వీటిని నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. పైగా ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించడం లేదు. అవురావురుమంటూ తింటున్న ప్రజలకు ఆరోగ్య సమస్యలు తప్పడం లేదు.

రెండు జిల్లాలకు ఒకేఒక్కడు

ఇరు జిల్లాల్లో వందల సంఖ్యలో పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు, వేలకొలది చిన్న హోటళ్లున్నాయి. వీటిలో తనిఖీ చేసేందుకు ఇరు జిల్లాలకు ఒకేఒక్క అధికారి ఉండటం గమనార్హం. ఈ అధికారి ప్రతి నెలా 12 తనిఖీలు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలి. వాటిలో నాణ్యత లోపిస్తే కేసులు నమోదు చేయాలి. ఆ తరువాత కేసులకు సంబంధించి దస్త్రాలు తయారు చేసుకొంటూ కోర్టు చుట్టూ వాయిదాలకు తిరగాలి. ఆయన ఒక్కడే ఇరు జిల్లాల బాధ్యతలు ఎలా నిర్వర్తిస్తారో అదికారులకే తెలియాలి.

ప్రజారోగ్యశాఖ ఖాళీ

కొత్తగూడెంలో నాలుగు మునిసిపాలిటీలు, ఖమ్మం నగరపాలకం, మధిర మునిసిపాలిటీలో ప్రజారోగ్యశాఖ ఖాళీగా ఉంది. ముఖ్యంగా ఖమ్మం కార్పొరేషన్‌లో ప్రజారోగ్య శాఖ విభాగంలో ఉండాల్సిన వైద్యుడు లేకపోవడం ప్రధానలోపం. గతంలో పాలకవర్గ సమావేశంలో వైద్యుడిని నియమించాలని, అలా కాని పక్షంలో డిప్యూటేషన్‌పై అయినా నియమించాలని డిమాండ్ వ్యక్తమయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. హోటళ్లల్లో పరిశుభ్రత పాటించకపోయినా, రోడ్డు పక్కనే పదార్థాలను వండి అందిస్తునప్పటికీ ఏమి చేయలేని స్థితిలో ఆ శాఖ ఉంది.


ఫాస్ట్‌ఫుడ్ సెంటర్

మాంసం మంచిదేనా?

ఇరుజిల్లాలో మాంసం విక్రయాలు రోజూ జోరుగా సాగుతాయి. మరిలొట్టలేసుకునే మాంసం మంచిదేనా అంటే కాదు అనే సమాధానం వస్తోంది. మాంసం విక్రయ దుకాణాల్లో జీవాలను వధించేప్పుడు దాని ఆరోగ్యపరిస్థితిని పశువైద్యుడు పరిశీలించాలి. అతడు ధ్రువీకరించాకే దాన్నికోయాలి. కానీ ఇరు జిల్లాల్లో ఈ నిబంధన అమలు కావడం లేదు. అసలు వధశాలల్లో పశువైద్యులే లేరు. ఫలితంగా రోగాల బారిన పడిన జీవాల మాంసమే దిక్కువుతోంది.

ఇరు జిల్లాల్లో ఇలా..

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 300 వరకు పెద్ద హోటళ్లు రెస్టారెంట్లు ఉన్నాయి. చిన్నాచితకా హోటళ్లయితే వేలసంఖ్యలో ఉంటాయి. వీటిల్లో సాగే వ్యాపారం రూ. కోట్లల్లో ఉంటుంది. ఆహార తనిఖీ అధికారులు ఇరు జిల్లాల్లో ప్రతి నెలా 12 కేసులు నమోదు చేయాలి. కానీ వాస్తవంగా చేస్తున్నది 6 నుంచి ఏడు కేసులే. ఇందుకు కారణం సిబ్బంది కొరత. గతేడాది రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆహార తనిఖీ శాఖను బలోపేతం చేయాలని, ఇందుకు సిబ్బందిని విరివిగా నియమించుకోవాలని ప్రభుత్వాన్ని తలంటినా తీసుకున్న చర్యలు దాదాపు శూన్యం. ఇరు జిల్లాలకే ఒకేఒక్క ఆహార తనిఖీ అధికారి ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉంటుందో అవగతం చేసుకోవచ్చు.


ఇలాంటి బిర్యానిల్లోనూ కల్తీ వంట తయారీ పదార్థాలు వాడుతున్నారన్న అనుమానాలున్నాయి...

చెట్టును ఢీకొన్న ఆటో: ముగ్గురికి గాయాలు

ముదిగొండ: ఖమ్మం నుంచి నేలకొండపల్లి వెళుతున్న ఆటో గోకినపల్లి సమీపంలో చెట్టును ఢీకొంది. ఈప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. నేలకొండపల్లి గ్రామానికి చెందిన లింగయ్య, వీరబాబు, దుర్గాలు ఆటోలో నేలకొండపల్లి వెళ్తుండగా ఆదివారం గోకినపల్లి సమీపంలో చెట్టును ఢీకొట్టారు. గాయపడిన ఈముగ్గురిని ఆటోలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్‌ఐ లవణ కుమార్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజీవ్‌కు ఘన నివాళి

● కేక్ కట్‌చేసి మిఠాయిల పంపిణీ

మధిర టౌన్: దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఆదివారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ వారసుడిగా దేశంలో ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశానికి పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్ అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు సూర్యదేవర కోటేశ్వరరావు, మిరియాల కాశీ, తలుపుల వెంకటేశ్వర్లు, గద్దల లాలయ్య, బత్తుల శ్రీనివాసరావు, రామకృష్ణ, బోడేపూడి గోపి, షేక్ మహబూబ్ పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాజీవ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మేకల లక్ష్మి రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ధనమ్మ, లక్ష్మి, రమ పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో: మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవగాంధీ 74వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు వేమిరెడి సుదాఖర్‌రెడ్డి మాట్లాడారు.

బోనకల్‌లో: మండలంలోని చిరునోముల గ్రామంలో ఆదివారం దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాలి దుర్గారావు, ఉమ్మినేని రమేష్, సుబ్బలక్ష్మి, తిరుపతిరావు, సర్దార్, కందుల పాపారావు తదితరులు పాల్గొన్నారు.



మధిరలో రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మండల సేవాదళ్ అధ్యక్షుడిగా అయిలూరి

ఎర్రుపాలెం: కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షుడిగా బనిగండ్లపాడు గ్రామానికి చెందిన అయిలూరి రాజశేఖర్‌రెడ్డిని నియమించారు. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సేవాదళ్ అధ్యక్షుడిగా పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్కకు తనను సేవాదళ్ అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు లింగాల నాగేశ్వరరావు, కడియం శ్రీనివాసరావు, ఎస్కే ఇస్మాయిల్, బాషా, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, శీలం నర్సిరెడ్డి పాల్గొన్నారు.

సెమిస్టర్ విధానంలో అంబేద్కర్ యూనివర్సిటీలో దూరవిద్య

మధిర టౌన్: విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలుచేస్తుందని యూనివర్సిటీ మధిర అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ బి.లలితబాబు తెలిపారు. ఆదివారం మధిరలోని అధ్యయన కేంద్రంలో నూతన విధానంపై అకాడమిక్ కౌన్సిలర్లకు అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, యూజీసీ ఉత్తర్వుల మేరకు అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2017-18 సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సులో చేరే విద్యార్థులు నూతన విధానం కిందనే సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. డిగ్రీ మొదటి సంవత్సరంలోనే విద్యార్థులు బీఏ, బీకాం, బీఎస్సీ సబ్జెక్టులను ఎంచుకోవాలని ఈవిధానంలో విద్యార్థికి సిలబస్ భారం తగ్గుతుందని తెలిపారు. సంవత్సరానికిబదులు ఆరునెలలకోసారి పరీక్షలు రాసే అవకాశముంటుందని తెలిపారు.

డిగ్రీ, పీజీ అడ్మిషన్ల గడువు 24

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో చేరేందుకు అడ్మిషన్ల గడువు ఈనెల 24వతేదీ వరకు ఉందని కోఆర్డినేటర్ లలితబాబు తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ, పీజీలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ, ఎంబీఏతోపాటు పలు డిప్లమో సర్టిఫికెట్ల కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇతర వివరాలకు మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించవల్సిందిగా కోరారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

ఎన్‌ఐవోఎస్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

చింతకాని: వయోజనులకు నిర్వహించే ఎన్‌ఐవోఎస్ పరీక్షలను సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వనరుల అధికారి కాత్యాయని(ఎస్‌ఆర్‌సీ) అన్నారు. మండలపరిధిలోని కొదుమూరు, లచ్చగూడెం, చింతకాని గ్రామాలలో వయోజనులకు నిర్వహిస్తున్న ఎన్‌ఐఓఎస్ పరీక్షలను ఆమె ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈపరీక్షలు చాలా విలువైనవని.. ప్రతిఒక్క వయోజనులు ఈపరీక్షలు రాసి పాసైతే వారికి మెమోలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అనంతరం సాక్షరభారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.ధనరాజ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామకోఆర్డినేటర్ వయోజనులకు పరీక్షలు నిర్వహించి వారి ప్రతిభను వెలికితీయాలని సూచించారు. సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ మందా శివకృష్ణను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సామ్రాజ్యం, ఆయాగ్రామాల సర్పంచ్‌లు రచబంటి శైలజ, గొడుగు రమేష్, గొల్లమందల మంగమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కొప్పుల గోవిందరావు, సాక్షరభారత్ గ్రామకోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లచ్చయ్య

చింతకాని: ఖమ్మం రెవెన్యూ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన వంకాయలపాటి లచ్చయ్య ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లచ్చయ్య ఎన్నిక పట్ల మండల రేషన్ డీలర్లు హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా లచ్చయ్య మాట్లాడుతూ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, ఆనంద్‌రావు, లక్ష్మి, తిరుపతిరావు, సీతరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించింది: టీడీపీ

బోనకల్: ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని టీడీపీ మండలాధ్యక్షుడు తన్నీరు రవి విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని బ్యాంకులలో రుణాలకు వడ్డీలు చెల్లిస్తేనే రుణమాఫీ డబ్బులు ఇస్తామని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీలతో సంబంధం లేకుండా రుణమాఫీ కింద వచ్చిన డబ్బులను రైతులకు నేరుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో టీడీపీ నాయకులు వల్లంకొండ వెంకట్రామయ్య, బందం రంగయ్య, ముత్తారపు వెంకటి, బాషా పాల్గొన్నారు.

భూదానం చేసిన రైతులకు సన్మానం



భూదానం చేసిన రైతులకు సన్మానం చేస్తున్న దృశ్యం

బోనకల్: మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో స్వచ్ఛందంగా భూదానం చేసిన రైతులను ఆదివారం ప్రజలు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు బాణోతు కొండ మాట్లాడుతూ గ్రామంలో 32మంది రైతులు రహదారి నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమిని ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్వోత్తమరెడ్డి, వంగాల సీత, తోట రామంజనేయులు, వెంకటేశ్వర్లు, రాఘవరావు, కోటయ్య పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురం గ్రామంవద్ద ఖమ్మం-బోనకల్ ప్రధాన రహదారిపై అక్రమంగా తరలిస్తున్న మూడున్నర క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని ఎస్‌ఐ సురేష్ ఆదివారం పట్టుకున్నారు. వివరాల ప్రకారం.. రేషన్‌బియ్యాన్ని ఖమ్మంనుంచి కృష్ణాజిల్లా వత్సవాయి మండలానికి తరలిస్తుండగా పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

ముదిగొండ: మండలపరిధిలోని కమలాపురంలో ఆదివారం ఖమ్మానికి చెందిన అఖిల కంటి ఆసుపత్రివారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని సర్పంచ్ బత్తుల వీరారెడ్డి, ఎంపీటీసీ వాకరామతారకంలు ప్రారంభించారు. ఈవైద్యశిబిరంలో డాక్టర్లు రాజేష్, అనిల్‌కుమార్ 90మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 25మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. మరికొంతమందికి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. ఈకార్యక్రమంలో పాలేరు షుగర్‌ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ వనం నర్సింగరావు, అఖిల కంటి ఆసుపత్రి డైరెక్టర్ మధుబాబు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ భాస్కర్‌రావు, మాధవరావు, వెంకటేశ్వరరెడ్డి, మరికంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజలందరూ మట్టి గణపతులనే పూజించాలి

మధిర టౌన్: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను అనుసరిస్తూ భక్తులందరూ మట్టి వినాయకుళ్లనే పూజించాలని మధిర డివిజన్ తెలంగాణ జాగృతి కోకన్వీనర్ కుంచం కృష్ణారావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగురంగుల విగ్రహాలను పూజించటం వల్ల వాతావరణ కాలుష్యం, జలకాలుష్యం కలిగి ప్రజలకు, జీవరాశులకు హాని కల్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టితో తయారుచేసిన విగ్రహాలను పూజించాలని కోరారు. మట్టి విగ్రహాలనే వాడాలని జాగృతి ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

మంత్రి తుమ్మలను కలిసిన నాయకులు

చింతకాని: రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును మండల టీఆర్ఎస్ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో కలిశారు. ఇటీవల మంత్రి తుమ్మల అనారోగ్యానికి గురవ్వడంతో మండల నాయకులు చల్లా అచ్చయ్య, పొనుగోటి రత్నకర్, బడే సాహెబ్, కృష్టారావులు ఆయన్ని కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల మండలంలో పార్టీ పరిస్థితులపై ఆరా తీశారు.



తుమ్మలను కలిసిన నాయకులు

సాగు, సంక్షేమ రంగాలకు సీఎం పెద్దపీట: కొండబాల

బోనకల్: సాగు, సంక్షేమ రంగాలకు సీఎం పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరావు తెలిపారు. స్థానిక టీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ నాయకత్వ పురస్కార అవార్డుకు కేసీఆర్‌ను ఎంపికచేయడం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. రైతుబిడ్డగా ఆయన రైతులకోసం పలు సంస్కరణలు చేపట్టినందున అవార్డు వచ్చిందని, ఇది రైతు సంక్షేమానికి నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతు రుణమాఫీ, ప్రాజెక్టుల రీడిజైన్, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై కేసీఆర్ లోతైన అధ్యయనం చేశారని పేర్కొన్నారు. అన్ని రకాలుగా కేసీఆర్ చేస్తున్న కృషిని గుర్తించి అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డును ఇచ్చినందుకుగాను అవార్డు ఎంపిక సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు బందం శ్రీను,మందడపు తిరుమలరావు, మక్కెన రమేష్,కొమ్మినేని సత్యనారాయణ, మురళి, దేవిడ్,శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండబాల

సినిమాలు

మధిర

- **శాంతి** — జయ జానకీ నాయక
- **శ్రీలక్ష్మీ శ్రీనివాస** — నేనే రాజు.. నేనే మంత్రి
- **వాసవి** — లై

జీఎస్టీ మాటున జీరో దందా..!

● కొత్త చట్టంలో వేబిల్లు సమస్యలు ● పనిచేయని కేంద్ర జీఎస్టీ వెబ్‌సైట్ ● రాష్ట్ర వ్యాట్ సైట్‌లోనే చెల్లింపులు ● సరకు రవాణాపై కొరవడిన నిఘా.. ●చెక్‌పోస్టుల ఎత్తివేతతో ఇష్టారాజ్యం ● ఇరు జిల్లాల్లో జోరుగా అక్రమ రవాణా

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)

'ఒకే దేశం.. ఒకే పన్ను' నినాదంతో కేంద్రం జీఎస్టీని అమల్లోకి తీసుకువచ్చింది. ఎక్కడా పన్ను ఎగవేతకు అవకాశం లేకుండా ఉండాలన్న ఉద్దేశంతో కేంద్రం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రోడ్డుపై సరుకు రవాణా వాహనాలకు చెక్‌పోస్టుల ఇబ్బందులు తొలిగాయి. అయితే ఈ నూతన పన్ను విధానం పూర్తిస్థాయిలో అమలులోకి రాకపోవడంతో అక్రమార్కులకు ఇది వరంలా మారుతోంది. గతంలో కొద్దోగొప్పో పన్నులు చెల్లించే వారు కూడా కాసుల కక్కుర్తితో ఎలాంటి టాక్స్‌లు చెల్లించకుండానే సరుకును సరిహద్దును దాటిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగా జిల్లాలో జోరుగా జీరో దందా సాగుతున్నట్లు తెలుస్తోంది.

ఇరు జిల్లాల్లో మూడు చెక్‌పోస్టులు ఎత్తివేత

జీఎస్టీ అమల్లో భాగంగా రాష్ట్ర సరిహద్దుల్లోని చెక్‌పోస్టులు ఎత్తివేశారు. అందులో భాగంగానే జిల్లాలోని ముత్తగూడెం, కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు అశ్వారావుపేట చెక్‌పోస్టులు మూసివేశారు. గతంలో ఆయా చెక్‌పోస్టుల ద్వారా ఏటా సుమారు రూ.50లక్షల ఆదాయం వచ్చేది. చెక్‌పోస్టులు ఎత్తివేసినా మొబైల్ బృందాలు పర్యవేక్షిస్తున్నాయని ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్న వాదన వినిపిస్తోంది. నిఘా వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వ్యాపారులు వక్రమార్గంలో జీరోదందా సాగిస్తున్నట్టు తెలుస్తోంది. జిల్లా నుంచి మార్కెట్‌లో జరిపే కొనుగోళ్లు దగ్గర నుంచి గ్రానైట్, పప్పుధాన్యాలు, ఇతరేత్రా సామగ్రితోపాటుగా, జిల్లాకు రావాల్సిన వస్తువులను కూడా ఎలాంటి పన్నులు చెల్లించకుండా దిగుమతి చేసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

రాష్ట్రం నుంచి కేంద్రానికి బాధ్యతలు

జీఎస్టీ అమల్లోకి వచ్చి నెలలు గడుస్తున్నా బాలారిష్టాలు ఇంకా తొలగలేదు. ఒక సమస్య పోతే మరో సమస్య తిప్పలు పెడుతూనే ఉంది. అయితే ఈ సమస్యలను పరిష్కరించడం అధికారులకు కూడా తలనొప్పిగా మారుతోంది. ప్రస్తుతం వేబిల్లుల సమస్య పలువురు వ్యాపారులకు, అధికారులకు అనేక ఇబ్బందులు సృష్టిస్తోంది. కొన్నిచోట్ల జీఎస్టీ చెల్లిస్తున్నా వేబిల్లులు ఆన్‌లైన్‌లో జనరేట్ కాకపోవడంతో వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో సరుకును ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తీసుకెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. జూలై నుంచి జీఎస్టీ అమల్లోకి రాగా.. ఈ చట్టం ప్రకారం ప్రస్తుతం రాష్ట్రంలో అమల్లో ఉన్న 17 చట్టాలు ఇందులో విలీనమయ్యాయి. దీని ప్రకారం ఇప్పటి వరకు వ్యాట్ పేరుతో చెల్లిస్తున్న టాక్స్‌కు స్వస్తి పలికి జీఎస్టీ పన్ను చెల్లించాలి. ఈ బాధ్యతలు రాష్ట్రం నుంచి కేంద్రానికి బదిలీ అయ్యాయి.

ఇంకా వ్యాట్ వెబ్‌సైట్‌లోనే..

వ్యాట్ అమల్లో ఉన్నప్పుడు రాష్ట్ర పరిధిలోనే వేబిల్లులు ఇచ్చేవారు. రాష్ట్రంలోని వ్యాపారుల వివరాలు వ్యాట్‌లో నమోదవడం, ఆ వివరాలు రాష్ట్ర అధికారుల వద్ద అందుబాటులో ఉండడంతో వే బిల్లులు జనరేట్ చేసే విషయంలో ఇబ్బందులుండేవి కావు. అయితే జీఎస్టీ అమల్లోకి రావడంతో వ్యాట్‌లో ఉన్న వారంతా అందులోకి మారాల్సి వచ్చింది.



ప్రస్తుతం కొత్తగా వ్యాపారాలు ప్రారంభించేవారు కూడా నేరుగా జీఎస్టీలోనే నమోదు చేసుకుంటున్నారు. దీంతో ఎవరెవరు జీఎస్టీ కింద నమోదయ్యారన్న వివరాలు రాష్ట్ర అధికారుల వద్ద లేవు. అంతేకాదు వ్యాట్ బదులు జీఎస్టీ రావడంతో వ్యాపారులకు ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో మొదటి నెల వేబిల్లులు లేకపోయినా సరుకు రవాణా చేసుకోవచ్చని కేంద్రం వెసులుబాటు కల్పించింది. అయితే ఈ నెల నుంచి కచ్చితంగా వేబిల్లులు ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. కానీ ప్రస్తుతం కేంద్ర జీఎస్టీ సైట్ ఇంకా అందుబాటులోకి రాలేదు. దాంతో వ్యాపారులు గతంలో రాష్ట్ర వ్యాట్ వెబ్‌సైట్‌లోనే చెల్లింపులు జరుపుతున్నారు.

అక్టోబర్ వరకూ ఆగాల్సిందేనా...

అక్టోబర్ నుంచి దేశ స్థాయిలో జీఎస్టీ వేబిల్లులు అమల్లోకి వస్తాయి. అప్పటి వరకూ ఆయా రాష్ట్రాలే వే బిల్లులు ఇచ్చే బాధ్యతను తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అధికారులు వే బిల్లులు ఇచ్చే బాధ్యతలు చూస్తున్నారు. జీఎస్టీ చెల్లించి ఆ నంబర్‌తో ఆన్‌లైన్‌లో వే బిల్లు జనరేట్ చేసుకోవచ్చు. కానీ కొత్తగా వ్యాపారాల్లోకి వచ్చి వ్యాట్ కాకుండా నేరుగా జీఎస్టీలో నమోదు చేసుకున్నవారికి ఇలా వే బిల్లులు జనరేట్ చేసుకోవడం ఇబ్బందిగా మారింది. వే బిల్లు లేకుండా రవాణా చేస్తే మధ్యలో ఎవరైనా అధికారులు పట్టుకుంటే సమస్యగా మారుతోందని పలువురు వ్యాపారులు వాపోతున్నారు. కాగా అక్టోబర్ వరకు ఇటువంటి సమస్యలు తప్పవని ఆడిటర్లు సమాధానమిచ్చారు. దీంతో డబ్బులు చెల్లించి కూడా మెటీరియల్‌ను తీసుకెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఇలా అనేక మంది వ్యాపారులు వే బిల్లుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.

మూన్నాళ్ల.. ముచ్చటే !

● బార్లా... తెరుస్తున్న మద్యం దుకాణాలు ● పర్మిట్ రూం నిబంధనలకు తూట్లు ● పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

ఖమ్మం కమాన్‌బజార్: 'సిటీకి ఎంతో మంది కమీషనర్లు వస్తుంటారు.. పోతుంటారు కానీ చంటిగాడు లోకల్' అనే సినిమా డైలాగ్ ప్రస్తుత ఖమ్మం ఎక్సైజ్ అధికారులకు ఖచ్చితంగా సరిపోతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వైన్‌షాపుల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూంలను బార్లకంటే అత్యాధునికంగా తయారు చేసి ఎథేచ్ఛగా వ్యాపారాలు సాగిస్తున్నారు. ఇదంతా సంబందిత అధికారుల కనుసన్నల్లోనే నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆరంభ శూరత్వమే..

ఇటీవల ఎక్సైజ్ అధికారులు మారడంతో జిల్లాలో మద్యం అక్రమాలు ఆగిపోతాయని అంతా భావించారు. దానికనుగుణంగా ఒక్కసారిగా పర్మిట్‌రూం పేరుతో నడుస్తున్న అదనపు గదులకు తాళాలు పడ్డాయి. దాంతో ఇక అంతా సవ్యంగానే సాగుతుందనుకున్న వారికి చేదు అనుభవమే ఎదురవుతోంది. ఆ గదులు కేవలం మూడురోజులు మాత్రమే మూత పడ్డాయి. ఏంజరిగిందో తెలియదు కానీ మళ్లీ ఎథేచ్ఛగా పర్మిట్ రూంల దందా కొనసాగుతోంది. ఈ వ్యవహారంలో లోకల్ వ్యాపారులు చెప్పినట్టుగా అధికారులు నడుచుకుంటున్నారన్న విమర్శలున్నాయి. ఇటీవల ఎక్సైజ్ శాఖలో బదిలీల్లో భాగంగా జిల్లాకు అంతా కొత్త అధికారులు వచ్చారు. వారు వచ్చే రావటంతోనే పర్మిట్ రూం దందాలపై విరుచుకు పడ్డారు. కొన్ని మద్యం దుకాణాలకు లక్షల్లో జరిమానాలు విధించారు. అయితే ఈ దందాలకు చెక్ పడకపోగా మరింత రెచ్చిపోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పర్మిట్ రూం నిబంధనలకు తూట్లు

మద్యం దుకాణాలకు అధికారులు పర్మిట్‌రూం అనుమతి ఇస్తారు. దీనికి యజమానులు రెండు లక్షల రూపాయలు చెల్లిస్తారు. పర్మిట్ రూం 50నుంచి 100లోపు స్క్వేర్ ఫీట్లు మాత్రమే ఉండాలి. అందులో కుర్చీలు, టేబుల్స్ ఏర్పాటు చేయకూడదు. తినుబండారాలకు అనుమతే లేదు. ఇలా ఎన్నో నిబంధన ఉంటాయి. కానీ వ్యాపారులు ఈ నిబందనలను తుంగలో తొక్కి ఎథేచ్ఛగా పర్మిట్ రూంలను ఫంక్షన్ హాల్స్‌ను తలపించేలా ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్నారు. జిల్లాలో 68వైన్ షాపులు ఉండగా 32బార్ అండ్ రెస్టారెంటులు ఉన్నాయి. అన్ని వైన్‌షాపుల్లో రెస్టారెంట్లను తలదన్నేలా సకల సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తూ మూడు పువ్వులు ఆరుకాయలుగా దందాకు పాల్పడుతున్నారు. ఖమ్మం నడిబొడ్డున ఉన్నతస్థాయి అధికారులు తిరిగే ప్రాంతాల్లోనే ఎన్నో మద్యం దుకాణాల్లో అదనపు గదులు కనిపిస్తున్నా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.రెస్టారెంట్లల్లో అందించే వంటకాలను కూడా ఇక్కడ అందిస్తున్నట్లు సమాచారం.

ముగియనున్న గడువు

మద్యం దుకాణాల లైసెన్స్ గడువు సెప్టెంబర్‌తో ముగియనుంది. దీంతో వ్యాపారాలు ఇంకా వక్రమార్గంలోనే నడుస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. చివరి అంకంలో ధనార్జనే ధ్యేయంగా వ్యాపారులు కల్తి మద్యం అమ్ముతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అధికారులు చూసిచూడనట్టు వ్యహరించటంతోనే వ్యాపారుల ఆగడాలకు అదుపులేకుండా పోయిందని పలువురు అంటున్నారు. అదనపు గదుల వ్యాపారాలతో రెస్టారెంట్ల యజమానులకు తీవ్రనష్టం జరుగుతోందని అధికారులకు విన్నవించినా మామూళ్ల మత్తులో పట్టించుకోవటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పర్మిట్‌రూంల దందాకు అధికారులు చెక్‌పెట్టాలని పలువురు కోరుకుంటున్నారు.

చర్చ 'కుడా' లేదు..!

● ప్రకటనకే పరిమితమైన 'ఖమ్మం నగరాభివృద్ధి సంస్థ'
● నిర్ణయం వెలువడి రెండునెలలైనా ప్రారంభం కాని కార్యచరణ
● సీఎంతో కలెక్టర్ల సమావేశంలోనూ చర్చకురాని అంశం

ఖమ్మం కార్పొరేషన్: ఖమ్మం నగరాభివృద్ధిసంస్థ(కుడా) ఏర్పాటుచేసే ఫైలుపై సీఎం కేసీఆర్ సంతకం చేసి సుమారు రెండునెలలు గడిచినా 'కుడా'పై నోటిఫికేషన్ రాకపోవడంతో ప్రజలు నిరాశ చెందుతున్నారు. 'కుడా' ఏర్పాటుకు అనుమతి ఇస్తూ సీఎం సంతకం చేసిన అనంతరం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులతో సీఎం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరాభివృద్ధి సంస్థ ఏర్పాటుపై చర్చిస్తారని అనుకొన్నారు. అయితే ఈ సమావేశంలో దీనిపై ఏర్పాట్లపై చర్చించలేదు. దాంతో ప్ర జలు నిరాశ చెందుతున్నారు. ఖమ్మం నగరా భివృద్ధి సంస(కుడా) పరిధి ఖమ్మం నగరానికి చుటుపక్కల 25కిలో మీటర్లు ఉం టుంది. ఖమ్మం, మధిర, వైరా, పాలేరు నియోజకవర్గాల్లోని గ్రామాలు 'కుడా' పరిధిలోకి వస్తాయి. ఇది ఏర్పాటైతే ప్రత్యేక నిధులతోపాటు ప్రత్యేక పాలకవర్గం ఉంటుంది.

'కుడా' ఏర్పాటు చేస్తారనే..

కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లను నగరాభివృద్ధి సంస్థలుగా మారుస్తామని గతంలోనే సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఖమ్మం మునిసిపాలిటీకూడా కార్పొరేషన్‌గా మారడంతో ఖమ్మం నగరాభివృద్ధి సంస్థగా ఏర్పడే అవకాశం వచ్చింది. 'కుడా' ఫైలుపై సీఎం సంతకం చేస్తారని ముందస్తుగా సంకేతాలు రావడంతో కార్పొరేషన్ పరిధిలో కొన్ని పనులు ఆగిపోయాయి. ముఖ్యంగా ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కూడా చర్చించారు. అయితే 'కుడా' ఏర్పాటుపై సీఎం సంసిద్ధం వ్యక్తం చేయడంతో ఐఏఎస్ అధికారి నియామకం ఆగిపోయింది. ఎందుకంటే 'కుడా' ఏర్పడితే దానికి ఐఏఎస్ స్థాయి అధికారే ఉంటారు. ఇక ఖమ్మం ఔటర్‌రింగ్‌రోడ్ నిర్మాణం పరిసర ప్రాంతాలు అంటే దంసలాపురం, ఖమ్మం రూరల్‌లోని కొన్ని గ్రామాలమీదుగా రింగ్‌రోడ్ నిర్మాణానికి సర్వే కూడా చేశారు. నిధులుకూడా కేటాయించారు. అయితే కేవలం 'కుడా' ఏర్పాటు గురించే రింగ్‌రోడ్ నిర్మాణం కూడా జాప్యం అవుతున్నదనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో 'కుడా' ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లాపై కమలం కన్ను..

● ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులకు వల
● రెండు జిల్లాల్లో బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్ పర్యటనకు కసరత్తు

(ఆంధ్రజ్యోతిప్రతినిధి-ఖమ్మం)

రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భారతీయ జనతపార్టీ ఉమ్మడి జిల్లాపై దృష్టి సారించింది. గత ఎన్నికల్లో కేవలం పినపాక అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రమే పోటీకి పరిమితమైన ఆ పార్టీ ఈసారి టీడీపీతో పొత్తు ఉన్నా లేకున్నా సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాల్లో పోటీచేసే ఆలోచనలో ఉంది. అందులో భాగంగా ఇప్పటినుంచే ఆపార్టీ కార్యచరణ సిద్ధం చేస్తోంది. భద్రాచలంలో రాష్ట్రస్థాయి కార్యవర్గాల సమావేశం అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ మళ్లీ జిల్లాపర్యటనకు రాబోతున్నారు. రెండు జిల్లాల్లో ఆయన పర్యటనపై ఆ పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ నెలలోనే లక్ష్మణ్ పర్యటన ఉంటుందని బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటీవల భద్రాచలం మాజీఎమ్మెల్యే కుంజ సత్యావతితోపాటు ఇల్లెందు, పినపాక నియోజకవర్గాలో పలు పార్టీల నేతలు, కార్యకర్తలు హైదరాబాదులో లక్ష్మణ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పార్టీ అధ్యక్షుడి పర్యటన సందర్భంగా భారీగా పార్టీలో చేరికలు జరిగేలా ఆ పార్టీ నేతలు వల విసుతున్నారు. పలువురి వైద్యులు, న్యాయవాదులు, వ్యాపారులు, వివిధ వర్గాలకు చెందినవారిని కూడా పార్టీలోకి ఆహ్వానించి బలోపేతం చేసేందుకు బీజేపీ కేడర్ కసరత్తు చేస్తోంది. ఫోన్లలో సంప్రదింపులు చేయడంతోపాటు స్వయంగా ఆహ్వానించే కార్యక్రమాన్ని గ్రామ, మండల, పట్టణ నాయకులు చేపడుతున్నారు. గతంలో ఆయాపార్టీల్లో చురుగ్గా పనిచేసి ప్రస్తుతం స్తబ్ధుగా ఉన్నవారిని ఆహ్వానిస్తున్నారు. ప్రధానంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన నియోజకవర్గాలలో గిరిజన అభ్యర్థులే బరిలో ఉండే అవకాశం ఉన్నందున గిరిజనులలో చదువుకున్న యువతీ, యువకులను పలు రంగాల్లో స్థిరపడిన వారిని పార్టీలోకి ఆహ్వానించి తద్వారా వారి సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ భావిస్తోంది. పట్టణాల్లో రిటైర్డు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు, వ్యాపారవర్గాలను కులసంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి కేంద్రంలోని మోదీ పాలన, బీజేపీ ద్వారా కేడర్‌కు లభించే గుర్తింపు తదితర అంశాలను తెలియచేసి పార్టీలలోకి ఆహ్వానించే కార్యక్రమాలను నేతలు చేపడుతున్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసిన తర్వాతనే రాష్ట్ర, జాతీయ స్థాయి పార్టీముఖ్య నేతల సభలు, సమావేశాలు నిర్వహించాలన్న ఆలోచనలో ఉన్నారు. దీనికి అనుగుణంగా ఖమ్మంలోకూడా వివిధ రంగాల్లోని ప్రముఖులను పార్టీలోకి ఆహ్వానించేందుకు సంప్రదింపులు సాగిస్తున్నారు. ప్రధాన పార్టీల్లోని ద్వితీయ, తృతీయశ్రేణి నాయకులు కొందరు ఎన్నికల సమయంలో పార్టీలోకి వచ్చేందుకు టచ్‌లో ఉన్నట్టు సమాచారం. తాము పనిచేస్తున్న పార్టీలో టికెట్ దక్కని నేతలు, ఆశావహులు బీజేపీ పడవ ఎక్కే అవకాశాలు జిల్లాలో కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ నేతల ప్రయత్నాలు ఎంత వరకు ఫలిస్తాయో వేచి చూడాల్సిందే..

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ల బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	07

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	21
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	11
టీటీడీ సదనం	26	05
సౌమిత్రి సదనం	30	09



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకరికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	23	29
కొత్తగూడెం	24	28

ప్రజా ఉద్యమాలపై అణచివేత తగదు

● ఖమ్మం జిల్లా కన్వీనర్ లక్ష్మాచారి ● రెండు జిల్లాలకు కమిటీల ఎన్నిక

ఏన్కూరు: ప్రజాస్వామ్య ముసుగు కింద ప్రజలపైనా, ప్రజా ఉద్యమాలపైనా పాలకుల అణచివేత తగదని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(వోపీడీఆర్)ఖమ్మం జిల్లా కన్వీనర్ బాణాల లక్ష్మాచారి అన్నారు. ఆదివారం ఏన్కూరులో ఉమ్మడిజిల్లాల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని, పంటలకు గిట్టుబాటు ధర లేదని, మహిళలపై దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. అనంతరం రెండుజిల్లాల వోపీడీఆర్ కమిటీలను ఎన్నుకున్నారు. ఖమ్మంజిల్లా కన్వీనర్‌గా బాణాల లక్ష్మాచారితోపాటు 13మందిని సభ్యులుగా నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా జక్కం శ్రీనుతోపాటు 13మందితో కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడిగె ఎర్రయ్య, పోలెబోయిన ముత్తయ్య, రామచంద్రయ్య, గోపాల్, మల్లయ్య, వెంకటనర్సయ్య, కోటేశ్వరరావు, సైదులు, యర్రా బాబు, లెనిన్ పాల్గొన్నారు.

రామయ్యకు ఘనంగా పట్టాభిషేకం

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామికి ఆదివారం పుష్యమి నక్షత్రం సందర్భంగా ఘనంగా పట్టాభిషేకం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి నిత్య కల్యాణ మండపంలో నిత్య కల్యాణం సంప్రదాయబద్దంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణదారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రబంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యదారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళాన్ని ఖమ్మానికి చెందిన శ్రీరంగం వాకుల బాష్యం అందజేశారు. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పట్టాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం



పట్టాభిషక్తుడైన రామయ్య



అన్నదానానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

పామాయిల్ రవాణా చార్జీలను పెంచాలని తుమ్మలకు వినతి

ఎమ్మెల్యే తాటి ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన పామాయిల్ రైతు సంఘం

దమ్మపేట: పామాయిల్ గెలలను కర్మాగారానికి రవాణ చార్జీలను పెంచాలని కోరుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అశ్వారావుపేట ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో పామాయిల్ రైతు సంఘం వినతిపత్రం అందజేసింది. వివరాలను ఆలపాటి ప్రసాద్ విలేకరుకు తెలిపారు. పామాయిల్ గెలలు కర్మాగారానికి చేర్చినందుకు టన్నుకు రూ.350/-కు చెల్లించాలని కోరామన్నారు. పామాయిల్ మార్కెట్ ఇంటర్ వెన్షన్ స్కీం(ఎంఐఎస్) టన్నుకు రూ.10,500/- ప్రకటించాలని వినతి పత్రంలో వివరించామన్నారు. తమ వినతికి తుమ్మల సానుకూలంగా స్పందించారన్నారు. వినతి పత్రం ఇచ్చినవారిలో సంఘం ప్రధాన కార్యదర్శి శీమకుర్తి వెంకటేశ్వరరావు వున్నారు.

తుమ్మలతో ఆయిల్‌ఫెడ్ అధికారుల సమావేశం

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టీఎస్ ఆయిల్‌ఫెడ్ అధికారులు హైదరాబాద్‌లోని మంత్రి స్వగృహంలో ఆదివారం సమావేశమయ్యారు. మంత్రిని ఈ సందర్భంగా ఆయిల్‌ఫెడ్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. కర్మాగారానికి ప్రస్తుతం వస్తున్న గెలలు పరిణామం, ఆయిల్ రికవరీ, కర్మాగారం పనితీరును మంత్రి అడిగి తెలుసుకున్నారని తెలిపారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారన్నారు. ఆయిల్ రికవరీ పెంచుకునేందుకు కృషి చేయాలని తుమ్మల సూచించినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



మంత్రి తుమ్మలకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

కుక్కల దాడిలో నాలుగు గొర్రెల మృతి

వైరా: మండలంలోని అష్టగుర్తిలో ఓ ఇంటిముందు ఉంచిన గొర్రెల మందపై కుక్కలు దాడిచేశాయి. ఈ దాడిలో నాలుగు గొర్రెలు మృత్యువాతపడ్డాయి. దాదాపు రూ.25వేల నష్టం వాటిల్లింది. గుమ్మా అనిల్ తనకు చెందిన దాదాపు 50నుంచి60గొర్రెల మందను ఇంటి ముందు నిలిపి ఉంచారు. అయితే హఠాత్తుగా ఆమందపై కుక్కలు దాడిచేసి చంపివేశాయి. రూ.25వేల నష్టం జరగ టంతో గొర్రెల యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

సినిమాలు

వైరా- వాసవీ

లై

ఏన్కూరు- లక్ష్మీనరసింహా

లై

హరితహారంలో
మొక్కలునాటిన సర్పంచ్‌లు

కారేపల్లి: మండల పరిధిలోని పోలంప ల్లిలో ఆదివారం పోలంపల్లి, బాగ్యనగర్‌తం డాలకు చెందిన సర్పంచ్‌లు దారవత్ భద్రు నాయక్, ఇస్లావత్ బన్సీలాల్ హరితహా రంలో బాగంగా మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో పలువురు యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హామీలు అమలుచేయాలి
డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్

కారేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగయు వకులకు ఇచ్చిన హామీలు అమలుచే యాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరు ద్దీన్ డిమాండ్ చేశారు. అదివారం బాగం రామనర్సయ్య కార్యాలయంలో జరిగిన మండల మహాసభలో ఆయన ముఖ్యఅతిథి గా పాల్గొని మాట్లాడుతూ లక్షఉద్యోగాలు ఇస్తానని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి మూడెళ్లపాలనలో పదివేల ఉద్యోగాలు కూడ ఇవ్వలేదన్నారు. కార్యక్రమానికి ఛై రాము అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇంటూరి అశోక్, ఆర్ నందిని, ఉపేందర్, రామారావు, కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.ఈసందర్భం గా వినా యకుడి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను వాడుకోవాలన్నారు.

కేసీఆర్‌కు అవార్డు అన్నదాతలకే గర్వకారణం

ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా: జాతీయస్థాయిలో సీఎం కేసీఆర్‌కు వ్యవసాయ నాయకత్వ అవార్డు రావడం రాష్ట్ర అన్నదాతలకు గర్వకారణమని ఎమ్మె ల్యే మదన్‌లాల్ పేర్కొన్నారు. సీఎం కేసీఆ ర్‌కు భారత ఆహార వ్యవసాయ మండలి నుంచి ప్రతిష్ఠాత్మకమైన వ్యవసాయ నాయ కత్వ అవార్డు వచ్చిన నేపథ్యంలో ఆదివారం వైరాలో ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కొంతమంది రైతులతో కలిసి పత్తిపైరులో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభి షేకం చేశారు. రాష్ట్ర ప్రతిష్ఠ ఈ అవార్డు ద్వారా జాతీయస్థాయిలో మరింత ఇనుమ డించిందని పేర్కొన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరాకు రూ.ఎనిమిదివేలు వ్యవసాయ పెట్టుబడి కింద నిధులివ్వటం, నిరంతర ఉచిత కరెంట్ ఇంకా రైతులకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఇరుపొర్యపు బాస్కర్‌రా వు, కస్నాల నాగకోటేశ్వరరావు, పట్టణకమిటీ అధ్యక్షుడు తన్నీరు నాగేశ్వరరావు, వైరా సర్పంచ్ వాలి, వైస్ఎంపీపీ తన్నీరు జ్యోతి, నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, గుజ్జర్లపూడి దేవ రాజ్, షేక్‌కౌసర్, మండెపూడి సత్యనారా యణ, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.


కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

వైద్య శిబిరం విజయవంతం

వైరా: వైరాలో ఆదివారం బోడేపూడి కళా నిలయం ఆధ్వర్యంలో చక్కెర నివారణ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ భారవి, పలువురు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సహకారంతో రోగులకు అల్పాహారం, అన్నదానం చేశారు. కార్యక్రమంలో కళాని లయం కార్యదర్శి బొంతు రాంబాబు, లయన్స్ క్లబ్ నిర్వాహకులు పుతుంబాక కృష్ణమూర్తి, డాక్టర్ కాపా మురళీకృష్ణ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వయోజనులకు పరీక్షలు

ఏన్కూరు: సాక్షరభారత్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పంచాయతీల్లో ఆదివారం ఎన్ వోబీఎస్ కింద వయోజనులకు పరీక్షలు నిర్వహించారు. ప్రతి పంచాయతీ నుంచి 16మందిచొ ప్పున 224మంది వయోజనులు పరీక్షలు రాశారు. ఈ పరీక్షలను మండల కో ఆర్డినేటర్ లక్కినే ని కృష్ణవేణి పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు, కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఖమ్మం నుంచి రాజస్థానీల పాదయాత్ర


కారేపల్లిలో పాదయాత్ర చేస్తున్న రాజస్థానీలు

కారేపల్లి: మండలకేంద్రంలో ఆదివారం ఖమ్మం పట్టణానికి చెందిన రాజస్థానీలు కారేపల్లిలో పాదయాత్రచేశారు. ప్రతి సంవత్సరం ఖమ్మం నుంచి భారీసంఖ్యలో విద్యార్థులు, యువకులు మహిళలు కారేపల్లి ద్వారా ఇల్లెందు వెళతారు. కారేపల్లిలో కొంతసమయం విశ్రాంతి తీసు కుంటారు. అనంతరం పాదయాత్ర ద్వారా ఇల్లెందు చేరుకుంటారు. అక్కడ జరిగే రాందేవ్ బాబా ఆలయంలో భజనకార్యక్రమంలో పాల్గొని తిరిగి ఖమ్మం పట్టణానికి బయలుదేరి వెళతా రు. వీరికి కావాల్సిన వసతులను ఖమ్మం పట్టణానికి చెందిన వ్యాపారులు సమకురుస్తారు.

బతుకమ్మ ఉత్సవాలు
ఘనంగా నిర్వహించాలి
జాగృతి జిల్లా కన్వీనర్ నాగేంద్ర

వైరా: దసరా సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలను ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వ హించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జాగృతి జిల్లా కన్వీనర్ వనం నాగేంద్రకు మార్ సూచించారు. ఆదివారం జాగృతి నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగేంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావే శంలో జిల్లా కోశాధికారి జీవసంత్, నియోజ కవర్గ యువత కన్వీనర్ వెంకటసుజిత్, కోక న్వీనర్ కొత్తా కృష్ణ, మండల కన్వీనర్ మాలె తేజ, ఉపేందర్, వెంకటకృష్ణ, తన్నీరు సూర్య నారాయణ, అచ్యుత్, మాదినేని సునీత, రజిని, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో రోగులకు
పండ్లు, రొట్టెల పంపిణీ

ఏన్కూరు: ఏన్కూరులో ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తొలుత కేక్ కట్‌చేశారు. స్థానిక హైస్కూల్లో మొక్కలు నాటారు. బీసీ హాస్టల్‌లో విద్యార్థు లకు పండ్లు, బిస్కెట్లు అందించారు. కార్యక్ర మంలో స్థానిక ఎస్ఐ నాగరాజు, ఫొటోగ్రా ఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి రామారావు, బీరెల్లి పరమేశు, మునిగడప సురేష్, జగన్, వెంకీ, బాబు, అఖిల్, అశోక్, మన్సూర్, సుధాకర్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు టీఆర్ఎస్ నాయకుల పరామర్శ

కొణిజర్ల: మండల పరిధిలోని సాలెబంజర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లకావత్ సీతరా ములు తల్లి లకావత్ బద్దిలి ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం టీఆర్ఎస్ జిల్లా నాయ కులు, ఎంపీ కార్యాలయం ఇన్‌చార్జీ తంబూరి దయాకర్‌రెడ్డి, బొర్రా రాజ శేఖర్, పొట్ల శ్రీను ఆమె చిత్రపటా నికి నివాళులు అర్పించి, మాజీ సర్పంచ్ సీతరాములును పరామర్శించారు. కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాయల పుల్లయ్య, ఏఎంసీ వైరా డైరక్టర్లు కోసూరి శ్రీనివాసరావు, కొనకంచి మోషా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

మతిస్థిమితం లేని వృద్ధురాలిని ఆశ్రమానికి తరలింపు

వైరా: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మతిస్థిమితం లేని కర్ణాటక రాష్ట్రానికి చెంది న ఓ వృద్ధ మహిళను అనాధ ఆశ్రమానికి తరలించారు. వైరా పాత బస్టాండ్ సెంటర్లో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఓ వృద్ధురాలిని అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, సభ్యుడు రామన అచ్యుత్ చొరవతో లయన్స్‌క్లబ్ వారు ఆశ్రమానికి తరలించారు. ఆ వృద్ధురా లికి అల్పాహారం కోసం లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లయన్స్‌క్లబ్ అధ్య క్షుడు పుతుంబాక కృష్ణమూర్తి ఆర్థికసాయం చేశారు.

ఘనంగా రాజీవ్ జయంతి



రాజీవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మల్లు నందిని, కారేపల్లిలో రాజీవ్‌కు నివాళి

వైరా: వైరాలో ఆదివారం దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ఈ వేడు కల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్.జానీ, నాయ కులు యడ్లపల్లి వీరయ్యచౌదరి, బోళ్ల గంగా రావు, పల్లపు కొండలు, నాగరాజు, నిప్పు, కుమార్, కిరణ్, శ్రీను, భాస్కర్ పాల్గొన్నారు.

కారేపల్లి: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతిని అదివారం కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల రాజీవ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రె స్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేం దర్‌మనియార్, పట్టణ అధ్యక్షుడు పోలగాని శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

వైరా: వైరాలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు అంగరంగవైభవంగా జరిగాయి. మహిళలు బోనాలు ఎత్తి ఊరే గింపు చేశారు. రంగుకాగితాలతో ప్రభలను అలంకరించి కోలాట డప్పువాయిద్యాలతో ఊరేగింపు చేశారు. ఆతర్వాత ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు మొక్కులు చెల్లించారు. వైరా అంతా కోలాహ లంగా మారింది.


బోనాలతో వస్తున్న మహిళలు


ప్రభలతో ఊరేగింపు

రైతుబాంధవుడికి

దక్కిన గౌరవమిది

● ముఖ్యమంత్రికి వచ్చిన పురస్కారం పట్ల మంత్రి తుమ్మల హర్షం



ఖమ్మం కలెక్టరేట్: 'గత మూడున్నరేళ్లుగా రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషికి దక్కిన పురస్కారం ఇది.. నిజమైన రైతు సేవకుడికి అందిన గౌరవం ఇది' ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భారత ఆహార, వ్యవసాయ మండలి ప్రతిష్టాత్మక అగ్రికల్చర్ లీడర్ షిప్-2017 అవార్డుకు ఎంపిక చేయడం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై విధంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడున్నరేళ్లలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి ఈ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఏ ముఖ్యమంత్రి కూడా అమలు చేయలేని పథకాలు, కార్యక్రమాలు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు మన పథకాలను ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయని, ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ పనితీరుకు నిదర్శనమని మంత్రి అన్నారు. ప్రధానంగా తెలంగాణలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలన్న ధ్యేయంతో విప్లవాత్మక విధానాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. తద్వారా లక్షలాది మంది రైతుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు రైతు సమగ్ర సర్వే, రైతులకు పెట్టుబడుల కోసం ఎకరాకు రూ. 8వేల కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. తెలంగాణలో కోటి ఎకరాల మాగాణికి సాగునీరందించే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసి వాటిని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పాలమూరు, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు సీఎం కృషిచేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. సీడ్‌బౌల్‌గా తెలంగాణను తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని తుమ్మల అభినందించారు. గత మూడేళ్లుగా రాష్ట్రంలో రైతులకు 22లక్షల వ్యవసాయ కనెక్షన్లకు 24గంటల నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. రైతుల రుణాలను రూ.17వేల కోట్లు మాఫీ చేశామన్నారు. గొప్ప పనులతో అవార్డుకు ఎంపికైన ముఖ్యమంత్రి.. సెప్టెంబర్ 5న ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ వ్యవసాయ నాయకత్వ సదస్సులో అవార్డును అందుకోనున్నట్లు తుమ్మల తెలిపారు.

భావితరాలకోసం హరితహారం

● కూసుమంచిలో మువ్వా విజయ్‌బాబు ● వెయ్యి మొక్కలు నాటిన డీసీసీబీ సిబ్బంది




మొక్క నాటుతున్న విజయ్‌బాబు, మొక్కకు ట్రీగార్డ్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

కూసుమంచి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం ఒక బృహత్తర కార్యక్రమమని, ఇది భావితరాల కోసమేనని జిల్లా సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి-నేలకొండపల్లి రహదారిని రు.26 కోట్లతో విస్తరిస్తున్న సంగతి తెలిసిందే. రహదారి విస్తరణలో భాగంగా చెట్లన్నీ నరికివేయడంతో.. నరికిన చెట్ల స్థానంలో డీసీసీబీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుంచి గంగబండతండా వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర వెయ్యి మొక్కలను నాటి, వాటికి ట్రెంచ్‌లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీసీసీబీకి చెందిన అన్ని బ్రాంచీల నుంచి సుమారు 400మందికిపైగా ఉద్యోగులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విజయ్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ.. జీవకోటికి ప్రాణాధారమైన మొక్కలను ప్రతిఒక్కనూ నాటాలని పిలుపునిచ్చారు. గతేడాది ఖమ్మం నగరంలో పెద్దఎత్తున మొక్కలు నాటి సంరక్షించినట్లు తెలిపారు. ఈఏడాది ఇప్పటికే అన్ని సంఘాల్లో, బ్యాంకుల ఆవరణలో రెండువేల మొక్కలు నాటినట్లు తెలిపారు. కూసుమంచిలో రహదారివిస్తరణలో ఏళ్ల వయస్సు కలిగిన చెట్లను నరికివేసినందున వాటిస్థానంలో కొత్తమొక్కలు నాటాలన్న మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత డీసీసీబీ చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం రూ.5లక్షలు సీడీఎఫ్ నిధులు కేటాయించామన్నారు. మొక్కలు నాటడం ద్వారా భావితరాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. చెట్లు అందించే సేవలకు వెలకట్టలేమన్నారు. సమాజహితం కోసం తాము మొక్కలు నాటే బాధ్యత కూడ తీసుకుంటున్నామన్నారు. ఇదే తరహాలో యువకులు, విద్యార్థులు భాగస్వాములవుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియలా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో నాగచెన్నారావు, జీఎం వసంతరావు, డీజీఎం గోపాలకృష్ణ, టీఆర్ఎస్ జిల్లా నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, ఆత్మఛైర్మన్ మద్ది మల్లారెడ్డి, సీడీసీ ఛైర్మన్ జూకూరిగోపాలరావు, ఎంపీపీ వెంకటరెడ్డి, జడ్పీటీసీ రామచంద్రు, నాగేశ్వరరావు, రవికుమార్, సుధాకర్‌రెడ్డి, ఆసిఫ్‌పాష, వేణు, మాదాసు ఉపేందర్, జనార్దన్ పాల్గొన్నారు.

మాతృభాషతోనే సంస్కారం: ద్వానా శాస్త్రి

● ఉపనిషత్తులు

వ్యక్తిత్వ వికాస గ్రంథాలు: చెన్నప్ప



మాట్లాడుతున్న డాక్టర్ ద్వా.నా.శాస్త్రి



ప్రసంగిస్తున్న మసన చెన్నప్ప

సత్తుపల్లి: సంస్కృతి, సభ్యత, సంస్కారం మాతృభాష నుంచే లభిస్తాయని డాక్టర్ ద్వాదశి నాగేశ్వర శాస్త్రి అన్నారు. స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో సాహిత్య సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తెలుగు మాధ్యమంలో సివిల్స్ సాధన, 'మానవ వ్యక్తిత్వ వికాస గ్రంథాలు ఉపనిషత్తులు' అనే అంశాలపై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా తెలుగు భాషలో సివిల్స్ సాధన అనే అంశంపై డాక్టర్ శాస్త్రి మాట్లాడుతూ మాతృభాషలో చదివితే ఉద్యోగాలు రావనే అభిప్రాయం విడనాడాలని అన్నారు. ఆంగ్లమాధ్యమంలో చదివిన విద్యార్థులు అనేక మంది ఇపుడు తెలుగు మాధ్యమంలో పోటీ పరీక్షల్లో పాల్గొంటున్నారని అన్నారు. నన్నయ మహాభారతం నుంచి ప్రాచీన, ఆధునిక కవులు రచించిన సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. ఉపనిషత్తులు భారతీయ సమాజ ఆమోదం పొందాయని డాక్టర్ చెన్నప్ప అన్నారు. ఉపనిషత్తులలో తత్వవివేచన ఉందని, నాలుగు వేదాలలో 23వేలకు పైగా శ్లోకాలున్నాయని వివరించారు. వీటన్నింటి సారాంశం ప్రపంచానికి జ్ఞానం అందించడమేనన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నరసింహారావు అధ్యక్షత వహించగా. సృజన బాధ్యులు రామకృష్ణ, బి.మధుసూదనరాజు, వాసు, ఆడమ్స్, రాంబాబు రెడ్డి, రాఘవరెడ్డి, శేషగిరిరావు, మాలతి, రామిశెట్టి శ్రీను, చల్లగుళ్ల అప్పారావు, జ్ఞాన సాగర్, మల్లికార్జునరావులు పాల్గొన్నారు.

ఆలిండియా బ్యాడ్మింటన్ టోర్నీ విజేత రుత్వికా



రుత్వికా శివాని

ఖమ్మంస్పోర్ట్స్: ఖమ్మం బ్యాడ్మింటన్ అకాడమీలో గతంలో శిక్షణ పొందిన రుత్వికాశివాని ఆదివారం మహారాష్ట్రలో జరిగిన ఆలిండియా సీనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నీలో మహిళల సింగిల్స్ విభాగంలో ప్రథమస్థానం సాధించింది. టోర్నీలో ప్రతీ మ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన శివానీ ఫైనల్‌కు చేరింది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో గోవా రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణి అనురాప్రభుదేశాయ్‌పై గెలుపొందింది. ఈ సందర్భంగా రుత్వికాశివానిని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కాటంనేని రమేష్, సెక్రటరీ బాలసాని ఆనంద్, ట్రెజరర్ శ్రీధర్‌రెడ్డి తదితరులు అభినందించారు.

వెటరన్ బ్యాడ్మింటన్ విజేతలకు..

ఏసీపీ అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న ఏసీపీ

ఖమ్మం స్పోర్ట్స్: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వెటరన్ బ్యాడ్మింటన్ టోర్నీలో 60 ఏళ్లు పైబడిన వారి విభాగంలో ప్రథమస్థానంలో నిలిచిన చావా వెంకటేశ్వ రరావు(సీక్వెల్‌క్లబ్), సైదయ్య(జూబ్లీక్లబ్)లను రూరల్ ఏసీపీ సురేష్‌కుమార్ అభినందించారు. ఆదివారం నగరంలోని సీక్వెల్ రిసార్ట్సులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మలివయసులో కూడా విజయాలు సాధిస్తున్న క్రీడాకారులు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ సందర్భంగా వారికి మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపు మురళి, రవిమారుత్, కొల్లి సత్యనారాయణ, డాక్టర్లు అసాధారణ్, నవీన్‌కుమార్, చంద్రశేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బిగ్‌బాస్‌షోని నిలిపివేయాలి: ఐద్వా

మయూరిసెంటర్: సమాజాన్ని పెడదోవ పట్టిస్తూ యువతను చెడు మార్గాలవైపు ఆలోచింపచేసేలా ప్రసారంమవుతున్న బిగ్‌బాస్ షోను వెంటనేనిలిపివేయాలని ఐద్వా త్రీటౌన్ అధ్యక్ష, కార్యదర్శులు యర్ర సుకన్య, పత్తిపాక నాగసులోచన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఆదివారం త్రీటౌన్ ఏరియాలో జరిగిన సమావేశంలోవారు మాట్లాడారు. బిగ్‌బాస్‌షో పేరుతో బూతులు మాట్లాడుతూ బట్టలు లేకుండా మసాజ్‌లు చేస్తూ టీవీషోలు ప్రసారం కావడంతో యువత చెడుమార్గాలవైపు వెళ్లే అవకాశం ఉందని వెంటనే షోను నిలిపివేయాలని కోరారు.

సినిమాలు

- ఆదిత్య — అన్నాబెల్లి
- వినోద — ఫిదా
- సుందర్‌మ్యాక్స్ — ఆనందోబ్రహ్మ
- నర్తకి — లై
- తిరుమల — జయజానకినాయక
- కిన్నెరసాని — గౌతమ్‌నందా
- శ్రీనివాస — నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● ఇంద్ర

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● సూపర్ లగ్జరీ

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

మంతిని కలిసిన జంజిరాల



పుష్పగుచ్ఛం అందిస్తున్న జంజిరాల

ఖమ్మంటౌన్: మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టీఆర్ఎస్ నాయకుడు జంజిరాల రాజేష్ ఆదివారం సాయంత్రం హైదరాబాదులోని మంత్రి నివాసంలో కలిశారు. ఆరోగ్యవివరాలు తెలుసుకు న్నారు.

మతి స్థిమితం లేని వ్యక్తులను అన్నం ఫౌండేషన్‌కు తరలింపు

ఖమ్మం క్రైం: నగరంలో రాపర్తి నగర్‌లో సంచరిస్తున్న ఇద్దరు మతి స్థిమితం లేని వ్యక్తులను టూటౌన్ పోలీసులు ఆదివారం అన్నం ఫౌండేషన్‌కు అప్పగించారు. అన్నం ఫౌండేషన్ నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వారిద్దరిని కోర్టు అనుమతితో హైదరాబాద్‌లోని మానసిక వైద్యశాలకు తరలిస్తామని చెప్పారు.ట

మాయగాడి కోసం పోలీసుల ఆరా..

పాస్ మెమోలు ఇప్పిస్తానని వేల రూపాయల వసూలు
వన్ టౌన్‌లో ఫిర్యాదుల వెల్లువ

ఖమ్మం క్రైం: విద్యార్థులను మోసం చేసి లక్షలాది రూపాయలతో ఉడాయించిన మాయగాడి కోసం వన్ టౌన్ పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. వివిధ ఎంట్రన్స్‌ల నుండి ఉన్నత విద్య వరకు ఏ సబ్జక్టుల్లో ఫెయిల్ అయినా సరే పాస్ మెమోలు ఇప్పిస్తానని మోసం చేసిన సత్తిరెడ్డి, ఉరఫ్ సతీష్‌రెడ్డి, అలియాస్ సంతోష్ రెడ్డిని పట్టుకునేందుకు వేట మొదలెట్టారు.. ఖమ్మం కవిరాజ్ నగర్‌లో ఒక విద్యా సంస్థను నెలకొల్పి ఫెయిల్ విద్యార్థులను వారి తల్లి తండ్రులను బుట్టలో వేసుకున్న సత్తిరెడ్డి వారి నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి సంస్థ బోర్డు తిప్పేసాడు. టెన్త్ క్లాస్ నుండి ఇంటర్, డిగ్రీ, పీజీ, తోపాటు నీట్, ఐఐటీ వంటి పరీక్షలు ఫెయిల్ అయిన వారికి పాస్ సర్టిఫికెట్లు ఇప్పిస్తానని నమ్మ బలికాడు.. అంతకు ముందుగానే అతని ప్లాన్‌లో బాగంగా నగరంలోని పలు ఇంటర్నెట్ సెంటర్లలో తన విద్యా సంస్థకు చెందిన స్టిక్కర్లు, పోస్టర్లు అంటించే వాడు. ఫెయిల్ అయిన విద్యార్థులకు శుభ వార్త అనే ప్రకటన ద్వారా ఆకర్షించేవాడు.. అకడమిక్ పరీక్షలు, పోటీ పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ పరీక్ష ఫలితాలు చూసుకునేందుకు వచ్చిన సమయంలో వారిలో ఫెయిల్ అయిన విద్యార్థులను సత్తిరెడ్డి అంటించిన ప్రకటన ఆకర్షించేది. ఆవిధంగా విద్యార్థులను, వారి తల్లి దండ్రులను తన మాయ మాటలతో మభ్యపెట్టి భారీగా డబ్బు గుంజాడు. పాస్ సర్టిఫికెట్లు ఇప్పిస్తానని గత మార్చి నెల నుండి ఒకొకరినుండి రూ. 6వేల నుండి 10వేల వరకు డబ్బు తీసుకున్నాడు. నెలలు గడుస్తున్నా కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనా ఎంతకీ పాస్ సర్టిఫికెట్ ఇవ్వక పోవటం గడువులు విధించి తిప్పుతుండటంతో అనుమానమొచ్చిన పలువురు విద్యార్థులు ప్రశ్నించటం, పలువురు రాజకీయ నాయకులు, తమ తల్లి దండ్రుల ద్వారా నిలదీయటంతో బోర్డు తిప్పేసి పరారయ్యాడు. ఖమ్మం ఒక్కచోటే కాక మహబూబ్‌నగర్, హైదరాబద్‌లోని హబ్సిగూడ, దిల్‌షుక్‌నగర్‌లలో బ్రాంచ్‌లు ఏర్పాటు చేసినట్లు ఆన్‌లైన్‌లో పేర్కొన్నాడు. ఆయా బ్రాంచ్‌ల పరిధిలోనూ ఇదే విధంగా పెద్ద మొత్తంలో వసూలు చేసి మాయమయ్యాడు. దీంతో మోసపోయిన విద్యార్థులు శనివారం రాత్రి స్థానిక వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేయటంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఖమ్మం తోపాటు పలు చోట్ల విద్యార్థుల ను మోసం చేసిన మాయగాడిని పట్టుకు నేందుకు పోలీసులు విచారణ తీవ్రం చేశారు.

ఉరేసుకొని ఆత్మహత్య

ఖమ్మం క్రైం: కడుపునొప్పి తాళలేక ఒక యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం రమణ గుట్టలోని సవరాల కాలనీకి చెందిన కుంచం బద్రి (19) కూలీ పనులు చేసుకొని జీవిస్తున్నాడు.. తల్లి దండ్రులు లేక పోవటంతో మేనమామ వద్ద ఉంటున్నాడు. శనివారం రాత్రి కడుపు నొప్పి రావటంతో ఇంట్లో ఉరివేసుకొని మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి దశ నుంచే దేశభక్తి పెంపొందాలి

ఖమ్మంసాంస్కృతికం: విద్యార్థిదశ నుంచే పిల్లల్లో దేశభక్తిని పెంపొందించాలని నేషనల్ యూత్ కో- ఆపరేటివ్ సొసైటీ జిల్లా కో- ఆర్డినేటర్ రామారావు, వ్యక్తిత్వ వికాస నిపుణురాలుతులసి అన్నారు. ఆదివారం స్థానిక వివేకానంద ఇన్సిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్సీలో జరిగిన బాలవికాస్‌శ్రద్ధ శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. మంచి పౌరుడిగా ఎదిగేందుకు కావాల్సిన లక్షణాలను వివరించారు.

జర్నలిస్టు వైద్యానికి గాయత్రి రవి ఆర్థిక సహాయం

ఖమ్మం కలెక్టరేట్: రెండు కిడ్నీలు చెడిపోయి వైద్యం చేయించుకునే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టు వంగూరి నాగేశ్వరరావు వైద్య ఖర్చుల కోసం గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు రవిచంద్ర రూ. 50వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ మెత్తాన్ని ఆదివారం బాధితుని భార్య వంగూరి ఈశ్వరికి గాయత్రి రవి కుమారుడు వద్దిరాజు నిఖిల్ చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నాయకులు ఆకుతోట ఆదినారాయణ, ఇస్మాయిల్, అడపాల నాగేందర్ తో గాయత్రి గ్రానైట్స్ మేనేజర్ చంద్రశేఖర్ సింగ్ తదితరులున్నారు.



నాగేశ్వరరావు భార్య ఈశ్వరికి ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్నదృశ్యం

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు





రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఐతం, పూలమాలలువేస్తున్న దీపక్‌చౌదరి



పండ్లు పంపిణీ చేస్తున్న ఎండీఫజల్

బైపాస్‌రోడ్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలు జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితంసత్యం ముందుగా రాజీవ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని, అప్పుడు దేశం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతికార్యకర్త నడుచుకుంటు పార్టీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోతు సోమ్లానాయక్, తిలక్, బండిమణి, తాజుద్దీన్, కొత్తసీతారాములు, శంకర్‌రావు, ఎండీఫజల్, వెంకటేశ్వరావు, అశోక్, నరేష్, రాధాకృష్ణ, సైదులునా యక్, రాజు, సాయికుమార్, అనంతలక్ష్మి, వినోదమ్మ, రామ్మూర్తి పాల్గొన్నారు.

మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో: మాజీ ప్రధానరాజీవ్ జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎండీ ఫజల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో ఫజల్‌పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నాగటిచం ద్రశేఖర్, సుశీల్, వెంకట్రావ్‌నాయక్, బానునాయక్, ఏసు, సుబాని, హకీం, గౌస్, రంజాన్, వెంకన్న పాల్గొన్నారు.

36వడివిజన్‌లో.. రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు 36వడివిజన్ కార్పొరేటర్ నాగండ్ల దీపక్‌చౌదరి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మయూరి సెంటర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడుఅయితం సత్యం, అనంతలక్ష్మి, నాగేశ్వరరావు, ప్రభాకర్,బాబు, తదితరులుపాల్గొన్నారు

'బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

బైపాస్‌రోడ్: వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమసంఘం రాష్ట్రఅధ్యక్షుడు ఎర్రా సత్యనారాయణ అన్నారు. ఖమ్మంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన కుల సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల జనాభా ప్రకారం చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలనిన్నారు. కేంద్రంలోని మంత్రిత్వ శాఖలో కూడా బీసీలకు అవకాశం కల్పించి జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో ఉంచాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో సంఘాలను ఏర్పాటుచేసి ముందుకుసాగాలని సూచించారు. ఇందుకు అన్నికుల సంఘాల సహకరిం చాలని కోరారు. సమావేశంలో బీసీ సం క్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిండిప్రోలు రామ్మూర్తి, ఉపాధ్యక్షుడు కూరాకుల నాగభూషణం, టి.నందగోపాల్, కూరపాటి వెంక టేశ్వర్లు ,కృష్ణమాచారి, ముస్లిం మైనారిటీ రా ష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దాసాహెబ్, షేక్ షకీనా, రమణకుమార్, వేణు, జ్వలిత పాల్గొన్నారు.

సాహిత్య వైతాళికుడు దేవులపల్లి: ఎస్బీ బేగ్

ఖమ్మం సాంస్కృతికం: తెలంగాణ ప్రాంతంలో సాహిత్య సంస్థలని సృజనాత్మ కత సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహనీ యుడు తెలంగాణసాహిత్య వైతాళికుడు దేవులపల్లి రామానుజారావు అని తెలంగాణ రాష్ట్రపారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్‌బీబేగ్ అన్నారు. ఆ దివారం రాత్రి స్థానిక శ్రీచైతన్య కళాశాలలో ఖమ్మం సాహితి మిత్రుల ఆధ్వర్యంలో రామాను జారావు శతజయంతిని నిర్వహిచారు. తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ చెన్న య్య మాట్లాడుతూ 70 ఏళ్లుగా ఆనాటి ఆంధ్రా సారస్వత పరిషత్ సాహిత్య అకాడమి స్థాపనలో విశే షకృషి చేసారన్నారు. ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘు, కవులు మువ్వాశ్రీనివాసరావు, సీతారాం, వంశీకృష్ణ, ఆంజనేయులు, ప్రసేన్, శ్రీచైతన్య విద్యాసంస్థ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరక్టర్ శ్రీవిద్య పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎస్‌బీబేగ్

ఏవీఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

మయూరి సెంటర్: ఆదివారం మీకోసం ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి భవన్‌లో నిర్మల్‌హృదయ్ పాఠశాల విద్యార్థులతో ఆదివారం కొవ్వొత్తులతోర్యాలీ నిర్వహించారు. ఈ లెట్ అజ్‌లిట్ ఎ క్యాండిల్, దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అంటు స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తిని కొనసాగించాలని నిర్వహించిన సెమినార్‌లో ఏవీఎం అధ్యక్షురాలు అమరావతి మాట్లాడారు. సమాజంలో నేటిపరిణామాలను విద్యార్థులకు వివరించారు. టీఎల్‌నర్సింహారావు అధ్యక్షతనజరిగిన ఈ కార్య క్రమంలో రమాదేవి, స్వామి, మురళి, పావని, రామారావు పాల్గొన్నారు.

ముగిసిన బోనాలజాతర



ముత్యాలమ్మ ఆలయం వద్ద బోనాలతో బారులు తీరిన మహిళలు

ఖమ్మంసాంస్కృతికం: నగరంలో బోనాల జాతర ఆదివారంతో ముగిసింది. శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు పెద్దఎత్తున బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తరలివెళ్లారు. డప్పు వాయిద్యాలతో గ్రూపులు, గ్రూపులుగా బోనాల చెల్లింపుకు తరలివెళ్లారు. బోనాలు చెల్లించి పసుపు, కుంకుమ పూలు, పండ్లు, గాజులు, చీరలు సమర్పించి తమ మొక్కుల్ని తీర్చున్నారు. తమకుటుంబాలను చల్లంగా చూడమని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయాల వద్ద భక్తులతో సందడిగా మారింది. నగరంలోని చర్చికాంపౌండ్ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం, జడ్పీసెంటర్, కాల్వొడ్డు, ఎన్ఎస్‌టీరోడ్ ఆలయాల్లో పూజలు జరిపి బోనాలు చెల్లించారు.

ఆకట్టుకున్న చాణక్య చంద్రగుప్త నాటకం



చాణక్యచంద్రగుప్త నాటకంలోని ఓ సన్నివేశం

ఖమ్మంసాంస్కృతికం: స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో నెలనెల వెన్నెల కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి ఖమ్మం కల్చరల్ అసోసియేసన్ వారు ప్రదర్శించిన చాణక్యచంద్రగుప్త చారిత్రాత్మక పద్యనాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తక్షశిలలో విద్యాభ్యాసంపూర్తిచేసి ఇద్దరు శిష్యులతో చాణిక్యుడు బయటకు రావడం, పాటలీపుత్ర రాజు మహాపద్మనందుని రాజ్యంలో చంద్రగుప్తుడిని చేరదీసి నవనందులను వధించి చంద్రగుప్తుడిని భారతదేశానికి రాజును చేస్తాడు. చంద్రగుప్తునికి చాణిక్యుడు సహాయపడుతున్నాడని తెలిసి నందరాజు చంద్రగుప్తుడిని చంపేందుకు తన కుమార్తెను విషకన్యగా తయారుచేసిచంద్రగుప్తుడిపై ప్రయోగిస్తాడు. విషయంతెలిసి చాణిక్యుడు చంద్రగుప్తునితో పర్వతకుడిని సంహరిస్తాడు. సన్నివేశాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇందులో చాణిక్యుడిగా సత్యనారాయణ, చంద్రగుప్తుడిగా రోశయ్యచౌదరి, రాక్షసమంత్రిగా చెన్నారావు, మహాపద్మనందుడిగా రామారావు, పర్వతరాజుగా వసంతరావు, విషకన్యగా గజలక్ష్మి పాత్రలను పోషించారు. నర్సింహారావు దర్శకత్వంలో ప్రసాద్‌బాబు, నర్సింహారావు రచనలో నాటకం ప్రదర్శించబడింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథి గారాష్ట్ర విత్త నాభివృద్ధిసంస్థ చైర్మన్‌కొండబాల కోటేశ్వరరావు, పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి మునిసిపల్ మాజీచైర్మన్ , కార్పొరేటర్ అఫ్రోజ్‌సమీనా, ఎంఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ మేనే జింగ్ పార్టనర్ మొగిలిశ్రీనవాసరెడ్డి, నెలనెలా వెన్నెల నిర్వాహకులు జగన్మోహన్‌రావు, ఏఎస్ కుమార్, అప్పారావు, డాక్టర్‌నా గబత్తిని రవి, కృష్ణప్రసాద్ హాజరయ్యారు.

పర్యావరణ పరిరక్షణపై ప్రచారం



పర్యావరణ పరిరక్షణపై ప్రచారం నిర్వహిస్తున్న కళాజాత బృందం

ఖమ్మంకార్పొరేషన్: రాష్ట్ర మునిసిపల్, డైరెక్టర్ ఆదేశాల మేరకు కళాజాత బృందం ఆదివారం నగరంలో పర్యావరణ పరిరక్షణపై కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్లాస్టిక్ వినియోగంపై జరిగే నష్టాలను వివరించారు. అలాగే వినాయకుడి మట్టి విగ్రహాలనే వినియోగించాలని ప్రజలకు అవగాహనకల్పించారు. వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్‌పారీస్ విగ్రహాలను వాడవద్దని పర్యావరణాన్ని కాపాడాలని కలాజాత బృందం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్‌డాక్టర్ పాపాలాల్, కమిషనర్ బి.శ్రీనివాస్, శానిటరి ఇన్స్‌పెక్టర్ ముర్తుజా పాల్గొన్నారు.

ఘనంగా గుంటుమల్లన్న శాంతి కల్యాణం

ఖమ్మంసాంస్కృతికం: నగరంలోని ట్రంక్‌రోడ్‌లోని శ్రీభ్రమరాంభ సమేత గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి శాంతి కళ్యాణం ఘనంగా జరిగింది. మాసశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక వేదికపై శాస్త్రోక్తంగా స్వామివారికి కల్యాణం కన్నులపండువగా జరిపారు. ఆలయ అర్చకులు దాములూరి వీరభద్రశర్మ, కృష్ణశర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆకుల సతీష్ ఈవోజగన్మోహన్‌రావులు పర్యవేక్షించారు.

పూర్వ విద్యార్థుల కలయిక

ఖమ్మంఎడ్యుకేషన్: నగరంలోని కేవీఎం బాలికల పాఠశాలలో 1987-88లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు సమ్మేళనం ఆదివారం స్థానిక పాఠశాలలో కలుసుకున్నారు.. రెంటాలసమత ఆధ్వర్యంలో జరిగిన ఈసమ్మేళనంలో ఆస్ట్రేలియాలో ఉంటున్న శ్రీదేవితోపాటు వివిధప్రాతాలలో నివాసముంటున్న వారంతా పాల్గొన్నారు. ఈసమ్మేళనంలో సునిత, దుర్గాకుమారి, శాంతకుమారి, లలిత, భారతి, గోవిందమ్మ, లత పాల్గొన్నారు.

వందశాతం మరుగుదొడ్లు ఉన్న మండలంగా తీర్చిదిద్దాలి: ఎంపీడీవో

రఘునాథపాలెం: మండలాన్ని వందశాతం మరగుదొడ్లు ఉన్న మండలంగా ప్రకటించుకోవాలని ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు సూచించారు. మండలంలో నాలుగు గంటల్లోమరుగుదొడ్డి పూర్తయ్యే విధంగా ప్రణాళికలు చేపట్టారని అందులో భాగంగా 200మరుగుదొడ్లకు మెటీరియల్‌తెప్పించినట్లు తెలిపారు. ఆదివారం మండలంలోని వివిధ ప్రాంతాలలో మోడల్‌టాయ్‌లెట్లకు ముగ్గులు పోసి నిర్మాణాలను ప్రారంభించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఆయన సూచించారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే మరుగుదొడ్డి ఉండాల్సిందేరనన్నారు. మరు గుదొడ్డిలేకుంటే ప్రభుత్వ పథకాలు నిలిపివే యనున్న ట్లుతెలిపారు.

కవితా సంపుటాల ఆవిష్కరణ

ఖమ్మంసాంస్కృతికం: స్థానిక సాహితీస్పేస్‌స్కూల్‌లో బోడేపుడి విజ్ఞానకేంద్రం, తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో ప్రజాకవి రామిశెట్టి రోశయ్య కవితా సంపుటాలను ఆదివారం ఆవిష్కరిచారు. చక్కని రచనలు చేసిన రోశయ్యను అభినందించారు. అనంతరం పుస్తక పరిచయం చేశారు. ఈకార్యక్రమంలో ప్రముఖులు మువ్వా శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, శ్రీనివాసారావు, పాఠశాల కరస్పాండెంట్ జమ్ముల రాఘవరావు పాల్గొన్నారు



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

‘సామూహిక సెలవు ఉద్యమానికి మద్దతు’

ఖమ్మం కలెక్టరేట్: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతినే అమలు చేయాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషణ్(టీఈఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం ఖమ్మంలోని జిల్లాశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులకు పాత పద్ధతిలోనే పెన్షన్ విధానాన్ని అమలుచేయాలన్నారు. దీనికోసం సెప్టెంబర్ 1న నిర్వహించనున్న సామూహిక సెలవుల ఉద్యమానికి టీఈఏ తమ సంపూర్ణమద్దతును ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి జిల్లా అధ్యక్షుడు పి నాగరాజు, జిల్లా కార్యదర్శి ఎస్కే మీరా, కోశాధికారి రాధిక, నవీన్‌కుమార్,ఎంవీరమణ,ఎం మధుకుమార్,అనిల్‌కుమార్, మహిళా నాయకులు వసంత తదితరులు పాల్గొన్నారు.

నిధుల కేటాయించటంలో నిర్లక్ష్యం: టీయూడీఎఫ్

ఖమ్మం అర్బన్: ఖమ్మం నగర అభివృద్ధి నిధులు కేటాయించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ అర్బన్ డెవలప్ మెంట్ ఫోరం (టీయూడీఎఫ్) రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం స్దానిక శాంతి నగర్ స్కూల్‌లో జరిగిన వన్‌టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత కార్పొరేషన్ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చినా ఇంత వరకు ఆ స్థాయిలో పురోగతి లేదన్నారు.మో టమర్రి జగన్ మోహన్ రావు, ఎస్కే సత్తార్ మియా, మర్రి బాబూరావు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ మద్దతు

ఖమ్మం అర్బన్: సమస్యల పరిష్కారం కోసం బ్యాంకు ఉద్యోగులు ఈనెల 22న జరుప తలపెట్టిన జాతీయ సమ్మెకు సీఐటీయూ మద్దతు ప్రకటిస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.. బ్యాంకుల ప్రైవేటీకరణ ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, ఉద్యోగులకు మెరుగైన వేతనాలు అందించాలని నిర్వహించే బ్యాంకుల జాతీయ సమ్మెకు మద్దతునిస్తామన్నారు.

‘మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి’

బైపాస్‌రోడ్: మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని కోరుతు జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ కార్యక్రమం డీసీసీ అధ్యక్షుడు ఐతం సత్యం ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు సత్యం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలుబండి మణి మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ స్థానిక సంస్థల్లో 33శాతం రిజర్వేషన్‌ను అమలు చేశారని, దానిని కేంద్ర, రాష్ట్రం చట్ట సభలలో సహాఅన్ని సంస్థలకు అమలయ్యే విధంగా ఆమోదించాలని కోరారు. కార్యక్రమంలో పి. అనంతలక్ష్మి, భవాని, ఇందిర, వినోదమ్మ, ప్రమీల, రజని పాల్గొన్నారు.

‘మీనేస్తం’ షార్ట్‌ఫిల్మ్ ప్రారంభించిన సీఐ

ఖమ్మం క్రైం: షీటీం అవగాహన కోసం నిర్మిస్తున్న మీ నేస్తం షార్ట్ ఫిల్మ్‌ను టూ టౌన్ సీఐ రాజిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మహిళలకు షీటీం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ షార్ట్ ఫిల్మ్‌ను రూపొందిస్తున్నట్లు చెప్పారు.. ఈ సందర్భంగా టూటౌన్ ఎదుట గల బస్టాప్‌లో కొన్ని దృశ్యాలను చిత్రీకరించారు. కార్యక్రమంలో షీటీం ఇన్‌చార్జ్ సీఐ అంజలి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యూనివర్శిటీలో సెమిస్టర్ విధానం

ఖమ్మంఎడ్యుకేషన్: డాక్టర్‌బీ ఆర్‌అంబేద్కర్ ఓపెన్‌యూనివర్శిటీలో సెమిస్టర్ విధానాన్ని ఈ విద్యాసంవత్సరంనుంచి ప్రవేశపెట్టినట్టు ఖమ్మంరీజనల్ సెంటర్ ఏడీ రమాదేవి తెలిపారు. స్థానిక ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో ఆదివారం అధ్యయన కేంద్రం కౌన్సిలర్స్‌తో చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ గురించి ఆమె వివరించారు. డిగ్రీ కోర్సుల్లో విద్యార్థులు ఈవిధానాన్ని గమనించాలన్నారు. డిగ్రీ, పీజీ ప్రవేశాల గడువు ఈనెల 24వతేదీ వరరకు ఉందని తెలిపారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆర్ఐఈవో దిష్టిబొమ్మ దహనం

మయూరి సెంటర్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో సెలవు దినాలలో కూడా నిర్వహిస్తోన్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతు ఆదివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నగరంలో అమరవీరుల స్థూపంవద్ద ఆర్ఐఈవో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా సంఘంజిల్లా కన్వీనర్ నవీన్ మాట్లాడారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం కూడా కళాశాలలు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకుగురి చేస్తున్నారన్నారు.

వెంటనే ఆదివారం కళాశాలలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి మోహన్, గణేష్,సాయి, ముఖేష్, రవితేజ పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

డీఎస్ఎంఎం జాతీయ సమావేశాన్ని జయప్రదం చేయాలి: కేవీపీఎస్

ఖమ్మంరూరల్: హైదరాబాదులో 27, 28తేదీలలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరిగే డీఎస్ఎంఎం జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి నందిగామ కృష్ణ తెలిపారు.ఈసందర్భంగా సమావేశం పోస్టర్‌ను నాయుడుపేటలో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం పెద్దతండా, పొన్నెకల్, వెంకటాయాపలెం, తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పి.సత్యనారాయణ, శ్రీను, వెంకన్న, ఉపేందర్, బుచ్చిరాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

సాక్షరభారత్ పరీక్షలు

ఖమ్మంరూరల్: ఖమ్మరూరల్ మండలంలో ఆదివారం సాక్షరభారత్ ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహించారు. మండలంలోని 25గ్రామపంచాయతీలలో సాక్షరభారత్ అభ్యాసకులకు ఎన్ఐవోఎస్‌పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షా కేంద్రాలను ఏపీవో అనిల్‌కుమార్ తనిఖీచేశారు.ఈసందర్భంగా పరీక్షలురాసిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీవో రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణమాస బోనాలు

కూసుమంచి: కూసుమంచిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం పురస్కరించకుని ముత్యాలమ్మ తల్లికి పెద్దఎత్తున బోనాలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా పిల్లల నుంచి పెద్దల వరకు మహిళలు భక్తి ప్రపత్తులతో బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం తల్లికి మొక్కులు చెల్లించారు. వర్షాలు కురవాలని, పంటలు పండాలని, వేడుకున్నారు. దీంతో ఆయా గ్రామంలో ఆదివారం పండుగ వాతావరణం కనిపించింది. నేలపట్ల గ్రామంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించి, మొక్కులు నిర్వహించారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని సత్యానారాయణపురం గ్రామంలో ఆదివారం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో ఆఖరి ఆదివారం కావడంతో అన్ని గ్రామాలలో భక్తులు గ్రామదేవతలకు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించారు. ఈకార్యక్రమంలో రీతికారెడ్డి, నికితారెడ్డి, నేహా, రాధ, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



.కూసుమంచిలో బోనాలతో వెళుతున్న మహిళలు



సత్యనారాయపురం వద్ద అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నదృశ్యం

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గెల్లాకు సన్మానం



గెల్లా వెంకటరమణగుప్తాను సన్మానిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: నేలకొండపల్లిలోని సత్యసాయిబాబా మందిరంలో ఆదివారం జరిగిన ముదిగొండ వాసవీక్లబ్ జోనల్ మీట్‌లో నేలకొండపల్లి వాసవీక్లబ్ సభ్యుడు గెల్లా వెంకటరమణ గుప్తాను ఘనంగా సన్మానించారు. రమణ క్లబ్ తరపున చేసిన సేవలకు గుర్తింపుగా సన్మానం చేసినట్లు జోన్ చైర్‌పర్సన్ మట్టపల్లి నర్సింహారావు చెప్పారు. ఈసందర్భంగా రమణగుప్తా మాట్లాడుతూ సన్మానించిన వాసవీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో యుగంధర్, కిషోర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో రేషన్‌డీలర్ కన్నుమూత

కూసుమంచి:మండలంలోని గైగొళ్లపల్లి రేషన్‌డీలర్ భూక్య మల్సూర్ (65) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. మల్సూర్‌కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడు కొంతకాలంగా కిడ్నీసంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. తహసీల్దార్ కృష్ణ, ఆర్ఐలు లక్ష్మణ్, నర్సమాంబ, డీలర్ల ఆసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తేజావత్ శ్రీనివాస్, ఆయాగ్రామాల డీలర్లు మృతుని కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. మల్సూర్ సీపీఐ సానుభూతి పరుడుకావడంతో సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మంగ్య తదితరులు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

రేషన్ డీలర్ల సంక్షేమసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్



కూసుమంచి: రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని రావిచెట్టుతండాకు చెందిన తేజావత్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నికలో భాగంగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయిన శ్రీనివాస్‌ను తహసీల్దార్ కృష్ణ, ఆయా గ్రామాల డీలర్లు అభినందించారు.

ఖమ్మం నుంచి రాజస్థానీల పాదయాత్ర



కారేపల్లిలో పాదయాత్ర చేస్తున్న రాజస్థానీలు

కారేపల్లి: మండలకేంద్రంలో అదివారం ఖమ్మం నగరానికి చెందిన రాజస్థానీలు కారేపల్లిలో పాదయాత్రచేశారు. ప్రతి సంవత్సరం ఖమ్మం నుంచి భారీసంఖ్యలో విద్యార్థులు, యువకులు మహిళలు కారేపల్లి ద్వార ఇల్లెందు వెళతారు. కారేపల్లిలో కొంతసమయం విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం పాదయాత్ర ద్వారా ఇల్లెందు చేరుకుంటారు. అక్కడ జరిగే రాందేవ్‌బాబా ఆలయంలో భజనకార్యక్రమంలో పాల్గొని తిరిగి ఖమ్మం పట్టణానికి బయలుదేరి వెళతారు. వీరికి కావాల్సిన వసతులను ఖమ్మం పట్టణానికి చెందిన వ్యాపారులు సమకూరుస్తారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధి ఘనత రాజీవ్‌దే

నవోదయ విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ భారతి ● కూసుమంచిలో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

కూసుమంచి: శాస్త్ర, సాంకేతిక రంగాలను అభివృద్ధి చేసిన ఘనత దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీదేనని పాలేరు జవహర్ నవోదయ విద్యాలయం ఇన్‌చార్జ్ భారతి తెలిపారు. ఆదివారం విద్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సద్భావనా దినోత్సవంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాజీవ్‌గాంధీ చేసిన కృషిని కొనియాడారు. నవోదయ విద్యాలయాల ఏర్పాటు ఆలోచన కూడ రాజీవ్‌గాంధిదేనని పేర్కొన్నారు. గ్రామీణప్రాంతాల్లో ఎంతో మంది పేదవిద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు జగదీష్, సురేష్‌కుమార్, ఎన్‌సీసీ ఇన్‌చార్జ్ టీవీఎన్‌రావు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కూసుమంచిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహ్మద్ హఫీజుద్దీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ శరత్, కిరణ్, జమీల్, వినోద, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పాలేరు నవోదయలో నివాళులర్పిస్తున్న వైస్ ప్రిన్సిపాల్



సద్భావనాదినోత్సవ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

ఎరువుల దుకాణాల్లో పోలీసుల తనిఖీ



తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ సుమన్

నేలకొండపల్లి: విత్తన దుకాణాల్లో కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని నేలకొండపల్లి ఎస్ఐ కొణతం సుమన్ హెచ్చరించారు. టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి ఎస్ఐ ఆదివారం నేలకొండపల్లిలోని ఎరువులు, విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణాల్లో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని రైతులను కోరారు. టాస్‌ఫోర్స్ ఏఎస్ఐ భాస్కర్, సిబ్బంది మంగీలాల్, గోపీకృష్ణ, తనిఖీల్లో పాల్గొన్న వారిలో ఉన్నారు.